Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 133, పేజీలు - 08
గురువారం, ఆగష్టు 3, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## ఎన్నికల వేల గులాబీ నాయకుల్లో
# తీవ్ర మనోవేదన

- ఒక వెలుగు వెలిగి ఇక్కడ జీరో అవుతున్న నేతలు



- పధవులు లేవు గుర్తింపు లేదు. రాజకీయ భవిష్యత్తు శూన్యం
- గులాబీ కండువ కప్పుకున్న వెంటనే అన్నింటికి దూరం
- ఎన్నికలు వస్తేనే దొరకు ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం, పాలన గుర్తుకు వస్తుంది.
- ఎన్నికలు వస్తేనే ఆయా సామాజిక వర్గాల నేతలకు గాలం వేసి ఓట్లు దండుకునే కుట్రలు.
- తను గెలవాలంటే ప్రత్యర్థులను బలహీనం చేయాలనే సిద్ధాంతాన్ని నమ్ముకున్న కేసీఆర్
- తన స్వార్థం కోసం ఎంతో మంది నాయకుల రాజకీయ భవిష్యత్తును శూన్యం చేసిన కేసీఆర్
- కేసీఆర్ కంట్లో పడేందుకు తహతహ లాడుతున్న నేతలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు వస్తేనే ప్రజలు, పాలన గుర్తొచ్చే మన గులాభి పాలకులు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని సామాజిక వర్గాల్లో బలమైన నేతలకు గాలం వేస్తు పదవుల ఆఫర్ ఇస్తుంది. కానీ ఏళ్లు గడుస్తున్నా వారికి పార్టీలో ప్రాధాన్యం, గుర్తింపు దక్కవు. అలాగే ఇతర పార్టీ పదవులతో వచ్చిన నేతలకు గులాబీ కండువా కప్పుకున్న తర్వాత అన్నీ దూర మవుతున్నాయి. ఈసారి ఎన్నికల్లోనైనా గుర్తించి టికెట్ ఇస్తారా, లేదా అనే మీమాంసంతో పలువురు నేతలు తీవ్ర ఆవేదనకు గురవుచున్నారు.

### అక్కడ వెలుగు వెలిగి ఇక్కడ జీరో అయి

అవసరమున్నప్పుడల్ల ఇతర పార్టీల నేతలను తన పార్టీలోకి చేర్చుకొని ప్రతిపక్షాలను బలహీన పర్చడం కేసీఅర్ కు వెన్నతో పెట్టిన విద్య. కేసీఅర్ ఇచ్చే మోసపు హామీలను నమ్మి కొందరు పదవులతో సహ బీఆర్ఎస్‌లో చేరితే మరికొందరు పదవుల కోసం చేరుతున్నారు. ఆయా సామాజిక వర్గాల్లో బలమైన నేతలకు కేసీఆర్ గాలం వేసి గులాబీ గూటికి చేర్చుతున్నారు. అయితే కొత్తగా చేరిన నేతలకు కేసీఆర్ మొండిచెయ్యి చూపుతున్నారని పార్టీలోని నేతలే అభిప్రాయ పడుతున్నారు. గతంలో రాజకీయాల్లో వెలుగు వెలిగిన నేతలు బీఆర్ఎస్‌లో జీరోగా మిగిలిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ముఖ్యంగా వీరిలో మోత్కుపల్లి నర్సింహులు, పెద్దిరెడ్డి, మండవ వెంకటేశ్వర్ రావు, తీగల కృష్ణారెడ్డి, తేరా చిన్నపరెడ్డి, క్యామ మల్లేష్, మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఉమామాధవరెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, స్వామిగౌడ్, భిక్షమయ్యగౌడ్, వన్నాల శ్రీరాములు, మందా జగన్నాధం, శశిధర్ రెడ్డి, రాజేశం గౌడ్, కోదూరు సత్యనారాయణ, అరవింద్ రెడ్డి, వెంకట్రావ్ ఇలా చాలామంది నేతలు ఈ కోవకు చెందినవారే. మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీరి రాజకీయ భవిష్యత్‌పై

6లో ▶

## హర్యానాలో
# మత ఘర్షణలు

- హర్యానాలో కొనసాగుతున్న మత ఘర్షణలు
- ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్న హింస
- ఢిల్లీలో భారీగా మోహరించిన భద్రతా బలగాలు



**చండీగఢ్ (ప్రశ్న న్యూస్)** హర్యానా రాష్ట్రం మత ఘర్షణలతో రణరంగంగా మారుతోంది. నుహ్ జిల్లాలో సోమవారం విశ్వహిందూ పరిషత్ చేపట్టిన బ్రిజ్ మండల్ జలాభిషేక యాత్రలో మొదలైన హింస మత ఘర్షణలకు దారి తీసింది. దీంతో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుని ఇప్పటివరకు

6లో ▶

## ఏపీలో 2024 ఎన్నికల తొలి అంకానికి శ్రీకారం

- రిటర్నింగ్ అధికారుల నియామకం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో మరి కొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. అటు, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజల మనసులు గెలుచుకునేందుకు ఇప్పటినుంచే తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తుండగా, అటు, ఎన్నికల సంఘం

6లో ▶

## ఆ బాధ్యత నేను
# తీసుకుంటా

- కడప జిల్లాలో చంద్రబాబు వ్యాఖ్యలు
- జమ్మలమడుగులో చంద్రబాబు పర్యటన
- సీమ ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేశారని ఫైర్
- ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు



**కడప (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగులో చంద్రబాబు పర్యటించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా అన్ని జిల్లాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. నందికొట్కూరుతో ప్రారంభించి, పాతపట్నంతో ముగింపు పలుకుతానన్నారు. జమ్మల మడుగు నియోజకవర్గంలో భూపేశ్ రెడ్డి బుల్లెట్‌లా దూసుకుపోతున్నారని జమ్మలమడుగులో సైకిల్ రెపరెపలాడుతోందన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలు, నేతలు ఎలా ప్రవర్తిస్తున్నారో ప్రజలు ఆలోచించుకోవాలని భూపేశ్ రెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలు ఎక్కువగా ఉండే నియోజకవర్గమైన

6లో ▶

# నిజం చెప్పిన మల్లారెడ్డి

- ప్రతిపక్షల ఆరోపణ నిజమేనని ఒప్పుకున్న మంత్రి
- ఆర్టీసీ విలీనం ఎన్నికల స్టంటేనంటూ వ్యాఖ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మైకు పట్టుకున్నారంటే చాలు డైలాగులతో అల్లాడిస్తుంటారు ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తుంటారు. తాను నడిచొచ్చిన ప్రయాణాన్ని తనదైన మాటల్లో చెప్తూ అందరినీ ఆకర్షిస్తుంటారు. ఇదంతా ఎవరో హీరో గురించి కాదు మన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గురించే. అయితే ఆయన ఎప్పటిలాగే ఇప్పుడు కూడా ఆసక్తిర స్టేట్‌మెంట్ ఇచ్చి వార్తల్లో హాట్ టాపిక్ అయ్యారు. ఇటీవలే జరిగిన కేబినెట్ మీటింగ్‌లో తీసున్న ప్రతిష్టాత్మక నిర్ణయం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం. ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టీసీ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తుండగా విపక్ష పార్టీల నేతలు మాత్రం ఇది కచ్చితంగా అధికార పార్టీ ఎన్నికల

6లో ▶

## రైతు రుణమాఫీ పూర్తికి
# కేసీఆర్ ఆదేశాలు

- నెలన్నరలోగా జరగాలని సీఎం ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల గడువు దగ్గరపడుతోంది. అక్టోబర్/నవంబర్‌లల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావొచ్చు. ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి అన్ని పార్టీలు కసరత్తు సాగిస్తోన్నాయి. అధికార భారత్ రాష్ట్ర సమితి, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ సర్వశక్తులను ఒడ్డుతున్నాయి. మూడోసారి అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ సారథి, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే అనేక వరాలను కురిపించిన విషయం తెలిసిందే. దివ్యాంగులకు పింఛన్ మొత్తాన్ని పెంచడం మొదలుకుని రాష్ట్ర రోడ్డు రవాణా

6లో ▶

## రాష్ట్రంలో బీజేపీ
# సీక్రెట్ ఆపరేషన్

- చేరికలపై దృష్టి సారించిన కమళనాథులు

- చాపకింద నీరులా విస్తరిస్తు బలం పెంచుకునే ప్రణాళికలు
- అన్ని నియోజక వర్గాలలో పూర్తి పట్టు సాధిఐచుకునే వ్యూహరచనలు
- క్షేత్ర స్థాయిలో బలం పెరిగినను చెప్పుకున్నంత మేరకు చేరికలు లేవు.
- బీఆర్ఎస్ కాంగ్రెస్ చేరికలను అడ్డుకుంటున్నరనే అనుమానం.
- చేరికలపై పూర్తిగా రహస్యాన్ని పాటించాలని నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో బలపడే దిశగా బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా పార్టీ అధిష్టానం, రాష్ట్ర బీజేపి నాయకత్వంలో పలు మార్పులు చేసి ఈటల రాజేందర్ కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ పరిణామాల అనంతరం కమళధళం పూర్తిగా చేరికల మీద దృష్టి సారించినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలంగా లేదని అసలు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా లేరని ఒక ప్రక్క బీఆర్ఎస్, కాంగ్రెస్

6లో ▶

## మద్యం షాపుల లైసెన్సుల జారీకి నోటిఫికేషన్

- డ్రా పద్ధతి ద్వారా లైసెన్సులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మద్యం దుకాణాల(లిక్కర్ షాపులు) లైసెన్సుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 2620 మద్యం దుకాణాలకు లైసెన్సుదారుల ఎంపికకు సంబంధించి అబ్కారీ శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. కాగా, మద్యం పాలసీలో ఏలాంటి మార్పు లేదు. పాత విధానం ద్వారానే మద్యం దుకాణాల లైసెన్సీలు జారీకి ఉత్తర్వులు ఇచ్చింది. దరఖాస్తు రుసుంలో కానీ, లైసెన్స్ ఫీజులోకాని ఏలాంటి మార్పు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. మద్యం దుకాణాల సంఖ్యలో కూడా ఏలాంటి మార్పు లేదు. ఇప్పుడున్న 2,620 మద్యం దుకాణాలకు లైసెన్సీల ఎంపిక ప్రక్రియ మొదలు కానుంది. ఆగస్టు 3వ తేదీన అబ్కారీ శాఖ జిల్లాల వారీగా నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ఇక, ఆగస్టు 4వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలై 18వ తేదీ వరకు కొనసాగుతుందని అబ్కారీ శాఖ తెలిపింది. ఆగస్టు 21వ తేదీన జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో డ్రా ద్వారా లైసెన్స్‌ల ఎంపిక కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం లైసెన్ల గడువు ఈ ఏడాది నవంబరు 30వ తేదీ వరకు ఉంది. ఆగస్టు నెలలో మద్యం లైసెన్సుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయినప్పటికీ..

6లో ▶

## ఆ సీటూ మనదే, గెలుపు మనదే

- పజన్ కళ్యాణ్ కాన్ఫిడ్వన్ట్
- తెనాలి నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం
- 2024లో గెలుపుపై ధీమాను వ్యక్తం చేశారు
- మనోహర్ అవసరం చాలా ఉందన్న పవన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు స్థిరత్వం ఇవ్వాలని బలమైన కాంక్షతోనే జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు పవన్ కళ్యాణ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత అభివృద్ధి ప్రాథమిక ఎజెండాగా ఎలా ఎదగాలన్నది నాయకులు పట్టించుకోలేదని కేవలం వారి వ్యక్తిగత ఎదుగుదల తప్ప, ప్రజా క్షేమం పట్టించుకోవడం లేదన్నారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో కచ్చితంగా జనసేన జెండా ఎగురుతుందన్నారు. మంగళగిరిలోని జనసేన

6లో ▶

## మరోసారి
# కేసీఆరే సీఎం

- దక్షిణ భారత్‌లో హ్యాట్రిక్ సీఎం అవుతారు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయమని మంత్రి కేటీఆర్ అన్నారు. మూడోసారి గెలిచి దక్షిణ భారత దేశంలో హ్యాట్రిక్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఉద్ఘాటించారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో

6లో ▶

## గుండె తరుక్కుపోతోంది, ప్రభుత్వం స్పందించాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో గవర్నర్ తమిళిసై



వరంగల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వరంగల్, హనుమకొండ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరద బాధితులను కలిసి వారితో మాట్లాడారు. వరద ప్రాంతాలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓరుగల్లు వరద బాధితులను చూస్తుంటే గుండె

6లో ▶

ప్రజాప్రశ్న

హైదరాబాద్, గురువారం 3, ఆగస్టు 2023

# ముంపు ప్రాంత రైతులకు తక్షణ సహాయంగా రూ. 25 వేలు అందించాలి

**పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి**



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలో గత నెల చివరి వారంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరి, మానేరు పరివాహక ప్రాంతలలో ఉన్న గ్రామాలలో నష్టపోయిన రైతులకు తక్షణ సహాయంగా 25 వేల రూపాయలు అందించాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు అందజేసిన వినతి పత్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి కోరారు.తాను గత రెండు రోజులుగా మానేరు పరివాహక ప్రాంతంలోని ముంపు గ్రామాలను,పంట పొలాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు,అడవి శ్రీరాంపూర్,ఖమ్మంపల్లి, మంథని మండలంలోని అడవి సోమన్ పల్లి,గోపాలపూర్, చిన్న ఓదాల,పెద్ద ఓదాల,ఆరెందా,స్వర్ణపల్లి,వెంకటాపూర్,మల్లారం,ఖాన్ సాయిపేట,ఖానాపూర్, మంథని, నాగేపల్లి, మల్హర్ రావు మండలంలోని తాడిచెర్ల మానేరు సరిహద్దు పంట పొలాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ గ్రామాలలో భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రమైన పంట నష్టం,ఆస్తి నష్టం (ఇండ్లు)పాడి పశువుల నష్టం వాటిల్లిందన్నారు. వరదల వల్ల జరిగిన నష్టం పై ప్రభుత్వం తక్షణమే అధికార బృందాలను పంపించి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.అదే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపించి తక్షణ సహాయం కింద నష్టపోయిన రైతులకు 25 వేలు ఇవ్వాలని ఈ విషయాన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. రైతన్నల పొలాలలో ఇసుక మేటలు పెట్టి ఖరీఫ్ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందిస్తూ,రైతన్నల అందరికి వారి పొలాలలో ఉన్న ఇసుక మేటలను అమ్ముకునేందుకు టి ఎస్ ఎం డి సి ద్వారా అనుమతి ఇచ్చి రైతులకు కొంత ఆర్థిక భరోసా కల్పించాలన్నారు.అలాగే కొట్టుకపోయిన, కాలిపోయిన పంపు సెట్లను రైతన్నలకు నూతన పంపు సెట్లు ఇవ్వాలని, వీటన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కలిసి రైతన్నల యొక్క సమస్యలను వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం అందించిన వారిలో పాటు రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, ఓడేడు సర్పంచ్ బక్కారావు,ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్, ఓడేడు ఉప సర్పంచ్ భాను తదితరులు ఉన్నారు.

# కొత్తగూడెం ప్రజల ఆత్మగౌరవాన్ని గడల కెసిఆర్ వద్ద తాకట్టు పెట్టాడు

**రాజకీయాల్లో పోటీ చేస్తానంటున్న గడల శ్రీనివాస్ ను విధులనుండి తొలగించాలి**

**ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రంలో దళిత, ఆదివాసీ గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాటిపల్లి రెసిడెన్సీలో జరిగిన విలేకరుల సమావేశంలో నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నత పదవిలో ఉండి తన స్వార్థం కోసం, తన రాజకీయ స్వలాభం కోసం కొత్తగూడెంలో ఇటీవల కాలంలో జిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజలను మభ్యపెట్టుతు వైద్య శాఖలో దూరపు ప్రాంతాల్లో పని చేస్తున్న వారిని భవిష్యత్ లో రాజకీయంగా తనకు ఉపయోగపడాలనే ఒప్పందంతో అక్రమ డిప్యూటేషన్ల ద్వారా తన అనుచరగణాన్ని సిద్ధం చేస్తున్నారన్నారు. అర్హత లేని వారికి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పించి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతు, గిరిజన హక్కులను సైతం కాలరాసి గిరిజనులకు, దళితులకు చెందవలసిన ఉద్యోగాలను ఇతర సామాజిక వర్గాలకు ఇస్తున్నారన్నారు. ఇవేకాక డాక్టర్ గడల శ్రీనివాస్ రావు మరెన్నో అవినీతి అక్రమాలు పాల్పడినట్లు తెలియ వచ్చిందని తక్షణమే అక్రమంగా నియామకం అయినా ఉద్యోగులను తొలగించుటతో పాటు అక్రమ డిప్యూటేషన్ లను రద్దుచేసి రాజ్యాంగ ప్రకారం అర్హత కలిగిన వారికి ఉద్యోగ నియమకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని రాజేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసపాటి శ్రీనివాస్, బిఎస్పీ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, ఆదివాసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొమరం బుచ్చయ్య, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, జిల్లా నాయకులు లకావత్ నాగేశ్వరావు, ఎస్సి, ఎస్టీ , బీసీ , మైనార్టీ సంఘాల జిల్లా అధ్యక్షులు బొంకూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రపంచంలోని అతిపెద్ద కార్గో విమానం ఎ 320




శంషాబాద్ (ప్రశ్న న్యూస్) థాయిలాండ్ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రపంచంలో అతిపెద్ద విమానం వచ్చింది. కార్గో వస్తువులతో కూడిన విమానం బుధవారం తెల్లవారుజామున శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. అత్యంత అరుదుగా వచ్చినటువంటి ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో విమానం కు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు అధికారులు.

# మెదక్ జిల్లా కేంద్రం పేరు కూడా సిద్దిపేట అని మార్చేస్తారేమో?

**డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తరలింపు ముమ్మాటికీ కుట్రనే**

**కార్యాలయాల తరలింపు ఎమ్మెల్యే చేతగానితనానికి నిదర్శనం**

**పరిపాలనపై పట్టు లేని అసమర్థ ఎమ్మెల్యే మెదక్ కు గ్రహణం**

**మంత్రి హరీష్ రావును చూస్తే వారికి వణుకు**

**తెలంగాణ పీసీసీ నేతలు**

**మ్యాడం బాలకృష్ణ సుప్రభాత రావు, ధ్వజం**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ స్థానిక ప్రజలు మేల్కొనకపోతే జిల్లా పేరు కూడా సిద్దిపేటగా మార్చేస్తారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు సుప్రభాత రావు, మ్యాడమ్ బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు. మెదక్ నుండి డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని సిద్దిపేటకు తరలించడం మంత్రి హరీష్ రావు కుట్ర ఫలితమేనని అన్నారు. మెదక్ ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి పరిపాలనపై పట్టు లేకపోవడంతో హరీష్ రావు ఆధిపత్యం పెరిగిందన్నారు. మెదక్ నుండి సిద్దిపేటకు అనేక కార్యాలయాలు ఇప్పటికే తరలించారని, తాజాగా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని కూడా తరలించడం పూర్తిగా అన్యాయం అన్నారు. ఎమ్మెల్యే చేతగానితనం మెదక్ ప్రజలకు శాపంగా మారిందన్నారు.

# కరెంట్ షాక్ తో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ మండలం జనకంపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్,రాయన్ పల్లి గ్రామానికి చెందిన బిక్షపతి, శంకరంపేట్ ఆర్ మండలం జంగారాయి తాండ చెందిన తుక్యా ఈ ముగ్గురు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున మొత్తం 15 లక్షలు విలువ గల చెక్కులను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ యం.లావణ్య రెడ్డి,మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజగౌడ్,ఎలక్ట్రిసిటీ డిఈ కృష్ణారావు,ఎ డి ఇ మోహన్ బాబు, ఏఈ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో పాలన గాలికి

## ఫామ్ హౌస్ వీడి పక్క రాష్ట్రములో పర్యటనలా.?

**బీజేపీ నాయకురాలు ఎం.రాజేశ్వరి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణా రాష్ట్రములో గత పదిరోజులుగా కురిసిన భారీ వర్షాలకు తెలంగాణా రాష్ట్రములో వాగులు వంకలు పొంగి పొర్లి చెరువులు కుంటలు తెగి ప్రజా జీవనం అస్తవ్యస్తం అయితే పట్టించుకోకుండా ఫామ్ హౌస్ వదిలిరాని ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు వెళ్లి బహిరంగ సభలు పెట్టడం కన్న తల్లికి బువ్వ పెట్టనోడు పిన్న తల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్న చందంగా ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు తెగిపోయి ప్రజా రవాణా దెబ్బతిన్నదని లక్షలాది ఎకరాల్లో పత్తి, పసుపు, మొక్కజొన్న, వరి పంటలు నష్టపోయిన రైతుల బాగోగులను తెలుకునేందుకు ముఖ్యమంత్రికి తీరిక లేదని గతంలో కొండగట్టు బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం వైఫల్యం వల్ల చనిపోయిన ఇంటర్మీడియట్ విద్యార్థుల కుటుంబాలను సైతం పరామర్శించే సమయం దొరకలేదు కానీ పక్క రాష్ట్రాల్లో జయంతులు వర్ధంతుల సభలకు హాజరయ్యేందుకు మాత్రం సమయం దొరుకుతుందని ఏద్దేవా చేశారు.అతిభారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు, వరదల వల్ల ఇళ్లల్లోకి నీరు వచ్చి తినడానికి తిండిలేక తాగడానికి నీరులేక వేలాది కుటుంబాలు తల్లడిల్లుతుంటే పట్టించుకోకుండా ముఖ్యమంత్రి స్థాయిలో ఇతర రాష్ట్రాల్లో పర్యటించడం సిగ్గుచేటని అన్నారు. మహారాష్ట్రలో జన్మించిన అన్నా బావు సాటే అనేక రచనలు చేశారని రష్యా లాంటి దేశాలు గుర్తించిన భారతదేశం గుర్తించకపోవడం దురదృష్టం అన్న ముఖ్యమంత్రి నరేంద్ర మోడి పరిపాలన దక్షతను మెచ్చుకొని ప్రపంచ దేశాలు కొనియాడితే భారతదేశంలోని ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి ఉండి గుర్తించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా వరద బాధితుల కుటుంబాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ సరోజ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా లో భాగంగా బుధవారం వాహన డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన వారికి బుధవారం మెదక్ లోని మాయ గార్డెన్ లో లెర్నింగ్ లైసెన్సులను అందజేశారు. లైసెన్స్ పొందడం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో లైసెన్సును అడ్రస్ ప్రూఫ్ గాచూపవచ్చని,ప్రమాదాలు జరిగినప్పుడు, వాహనాలు కొనుగోలు చేసే సమయంలో ఎంత ఉపయోగపడుతుందని చెప్పారు. లర్నింగ్ లైసెన్స్ పొందిన వారందరూ శాశ్వత వాహన లైసెన్స్ పొందేందుకు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోవాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు కచ్చితంగా లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ యం. లావణ్య రెడ్డి, మునిసిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్ బిరాస పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ జయరాజ్, లక్ష్మీనారాయణ,కిషోర్, నాయకులు అశోక్, లింగారెడ్డి, సుమన్, జుబేర్, కిరణ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ చేతుల మీదగా పట్టా పంపిణీ కార్యక్రమం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) రిజిస్ట్రేషన్లపై ఆంక్షలతో ఇబ్బందిపడుతున్న ఆరు నియోజకవర్గాల్లోని 44 కాలనీలకు విముక్తి కల్పించే ఉద్దేశ్యంతో ఆంక్షలను గతంలో ఎత్తివేస్తూ జీవో 118 విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. దానిలో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 4000 మంది లబ్ధిదారులకు రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేషం, బొగ్గారపు దయానంద్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, మల్కాజిగిరి కలెక్టర్ అమోయ్ కుమార్, జీ హెచ్ ఎం సీ కమిషనర్ రోనాల్డ్ రోస్, వివిధ శాఖల అధికారులు,మాజీ కార్పొరేటర్లు, మాజీ ఛైర్మన్లు, ఉద్యమకారులు, డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు ,మాజీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృదే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ఏజెండా

**- మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో ప్రజా సమస్యలే పరిష్కారంగా, అభివృద్దే లక్ష్యంగా కార్పొరేటర్,స్థానిక నాయకులతో కలిసి మంజూరై చేపట్టాల్సిన ఉండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డు అభివృద్ధి పనులపై బుధవారం కాలనీలో పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు సమగ్ర అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో మున్సిపల్ శాఖమంత్రివర్యులు కేటీఆర్ దిశానిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని అన్నారు.హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను మెరుగు పరిచే విధంగా ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, డివిజన్ పరిధిలోని చేపటాల్సిన ప్రధాన అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రటరీ సాంబశివరావు,కృష్ణ కాలనీ బస్తి అధ్యక్షులు కృష్ణ యాదవ్,సుభాష్ చంద్రబోస్ నగర్ బస్తి అధ్యక్షులు ముక్తర్,నాయకులు సత్యనారాయణ,రామకృష్ణ,రాములు యాదవ్,అంకా రావు,ఆదిత్య నగర్ యూత్ ఆధ్యక్షులు మహమ్మద్ ఖాజా,యూత్ సభ్యులు రవి యాదవ్,గోపి,జునైద,మహిళలు శశిరేఖ,లక్ష్మి,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సర్పంచి రామగిరి లావణ్య**



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్వంలో ముందు జాగ్రత్తగా దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం జరిగింది. ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే అనేక వ్యాధులు సోకే పరిస్థితులు ఉన్నందున ముందు జాగ్రత్తగా పాకింగ్ చేయించడం జరిగిందని సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చూసుకోవాలని లేకపోతే అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# రికవరీ అవుతున్నా ఇంకా వర్రీయే

విజయ్ మాల్యా, నీరవ్ మోదీ లాంటి పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్లకు సంబంధించి 19 కేసుల్లో రూ.15,000 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరీ చెప్పారు. అక్రమ నగదు చలామణి చట్టం(పీఎంఎల్ఏ) కింద రూ. 15,113.02 కోట్ల ఆస్తులు ప్రభుత్వ రంగ బ్యాంకులకు తిరిగి వచ్చాయని మంత్రి వివరించారు. ఈ మొత్తం కేసుల్లో రూ. 40 వేల కోట్లకు పైగా జరిగిన మోసంలో మూడో వంతు కంటే ఎక్కువ.ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటివరకు నలుగురు ఆర్థిక నేరగాళ్లను భారత్‌కు అప్పగించిందని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక నేరగాళ్లలో పరారీలో ఉన్న డైమండ్ వ్యాపారీ నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ బ్యాంకులకు ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన రూ. 8,738 కోట్లే అత్యధికం.మొత్తంగా ఈ ఏడాది మార్చి 31 నాటికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు టాప్-50 ఉద్దేశపూర్వక ఎగవేతదారులు రూ. 87,295 కోట్లు బకాయిపడ్డారు. ఎరా ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ రూ. 5,750 కోట్లు, ఆర్ఈఐ ఆగ్రో రూ. 5,148 కోట్లు, ఏబీజీ షిప్‌యార్డ్ రూ. 4,774 కోట్లు, కాన్‌కాస్ట్ స్టీల్ అండ్ పవర్ రూ. 3,911 కోట్లు వాణిజ్య బ్యాంకులకు బకాయిపడ్డ డిఫాల్టర్లు అని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక నేరగాళ్లు, పారిపోయిన వారి నుంచి గత ఐదేళ్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 180 బిలియన్ డాలర్లను రికవరీ చేసింది. నాలుగు నుండి ఐదు సంవత్సరాలలో, ఈ ప్రభుత్వం ఈ వ్యక్తులను తీవ్రంగా వెంబడించడం ప్రారంభించిన తర్వాత ఆర్థిక నేరస్థుల నుండి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 180 బిలియన్ డాలర్లను రికవరీ చేయగలిగింది. అటువంటి నేరస్థులు చేసిన మొత్తం ఆర్థిక మోసాలు అంచనా వేయబడ్డాయి. దాదాపు 272 బిలియన్ డాలర్లు. పారిపోయిన వ్యక్తులను పట్టుకునేందుకు, వారి అక్రమ సంపదను భారతదేశంతో సహా రాష్ట్రాలు స్వాధీనం చేసుకున్నాయని నిర్ధారించడానికి పాల్గొనే దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. మరోవైపు దేశంలో వివిధ ఆర్థిక నేరాలకు పాల్పడిన 33 మంది విదేశాల్లో తలదాచుకొంటున్నారు. వీరిపై సీబీఐతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులు నమోదు చేసినట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో వెల్లడించింది. వీరిలో విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, నీశాల్ మోదీ, మెహుల్ చోక్సీ, లలిత్ మోదీ, నితిన్ జే సందేసరా, దీప్తి చేతన్‌కుమార్ తదితరులున్నట్టు తెలిపింది. ఈ నిందితులకు చెందిన రూ.47,099 కోట్ల ఆస్తులను జప్తు చేసేందుకు వివిధ కోర్టుల్లో 115 కేసులు కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది. వీరిపై మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు చేపట్టనున్నట్టు పేర్కొన్నది. 2018లో భారతీయ బ్యాంకింగ్ రంగాన్ని కుదిపేసిన బ్యాంక్ మోసంలో భాగంగా మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ. 4,644 కోట్ల భారీ రుణ ఎగవేతను కలిగి ఉంది. జతిన్ మెహతా యొక్క విన్సమ్ డైమండ్స్ అండ్ జువెలరీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ. 1,390 కోట్లు బకాయిపడింది, రూ. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు 984 కోట్లు, కెనరా బ్యాంకుకు రూ.636 కోట్లు. ఏబీజీ షిప్‌యార్డ్ ఎస్‌బీఐకి రూ.1,875 కోట్లు, రుచి సోయా ఇండస్ట్రీస్ ఎస్‌బీఐకి రూ.1,618 కోట్లు, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ ఎస్‌బీఐకి రూ.586 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఆర్థిక నేరగాళ్లు, ఇతర నేరస్థులు ఇంగ్లాండ్ ని సొంత దేశంగానే భావిస్తారు.ఇంకా అక్కడ మానవ హక్కుల పరిరక్షణ నియమాలు అత్యంత కఠినంగా ఉంటాయి.బ్రిటన్ మానవ హక్కుల పరిరక్షణ అంతర్జాతీయ ఒప్పందంలో ఒక సభ్యత్వ దేశం.బ్రిటన్ లో కోర్టులు మానవ హక్కుల పరిరక్షణకి అధిక ప్రాధాన్యత ఇస్తాయి.ఒకవేళ వేరే దేశంలో ఆ నేరస్థుడు ఏ మాత్రం హింసకు గురవుతాడని అనుమానం వచ్చినా, ఆ నేరస్థుడిని ఆ దేశం పంపవు, ఆ నేరస్థుడు అక్కడ నేరం చేసేడని తెలిసినా కూడా.సుమారు 5,500 మంది భారతదేశపు నేరగాళ్లు మరియు ఇతరులు 2013 నుండి బ్రిటన్ లో ఆశ్రయం పొందుతున్నారు.అక్కడ ఆశ్రయం పొందిన వారిని కోర్టు ద్వారా ఇక్కడికి రప్పించాలంటే ఎంతో సమయం పడుతుంది.అలాగే అక్కడ నేరస్థుణ్ణి ఇక్కడకు రప్పించడానికి కూడా ఏళ్లకి ఏళ్లు పడుతుంది.బ్రిటన్ ఇప్పటిదాకా కేవలం ఒకే ఒక్కడిని సమీర్ భాయ్ వినూభాయ్ పటేల్ అనే నేరస్థుణ్ణి 2016లో అప్పగించింది,

అప్పటికీ భారత్, బ్రిటన్ మధ్య నేరస్థుల మార్పిడి ఒప్పందం1992 ఉన్నా కూడా ఈ విషయంలో భారత్ కొంచెం నిక్కచ్చిగానే వ్యవహరించిందని చెప్పచ్చు.భారత్ చాలామంది నేరస్థులను అప్పగించింది. బ్రిటన్ పారిపోయిన ఆర్థిక నేరస్తులు ఇంకా ఇతరులను బ్రిటన్ కోర్టులు మన దేశం పంపడానికి సుమారు ఒక 15 సంవత్సరాలు పడుతుందనుకుందాం. ఇక్కడ కోర్టుల చుట్టూ మరొక దశాబ్దం గడిచిపోతుంది.ఈ లోగా అతను తీవ్ర వ్యాధిగ్రస్తుడవడమో, చనిపోవడమో జరుగుతుంది.అందుకే భారతదేశపు నేరగాళ్లు బ్రిటన్ లో అశ్రయం పొందుతారు.

## కనుమరుగైన గోళీ సోడా.. కొంగొత్తగా మార్కెట్‌లోకి..

# సమ్మర్‌లో పెరిగిన డిమాండ్





మద్దూరు(ధూళిమిట్ట) : ఓ సినిమాలో 'నువ్వు విజిలేస్తే.. ఆంధ్రా సోడా బుడ్డీ' అనే పాట ఎంత ట్రెండ్ సృష్టించిందో అందరికీ తెలిసిందే! అచ్చం అలానే అనేక సంవత్సరాలు గోళీ సోడా ఒక ఊపు ఊపింది. అది తాగితే గానీ ఉపశమనం పొందే పరిస్థితి ఉండేది కాదు. కడుపు ఉబ్బరంగా ఉన్నట్లు.. పొట్టషేర్లు పట్టేసినట్లు.. అన్నం అరగనట్టు.. తేన్పు రాలేనట్టు.. ఇలా ఏ ఫీలింగ్ అనిపించినా ఒక్క గోళీ సోడా తాగితే వీటన్నంటికీ సమాధానం చెప్పేది! ఇప్పుడా గోళీ సోడా ఖాళీ అయ్యింది. రోజుకో రకం సోడా మెషీన్లు అందుబాటులోకి రావడంతో గోళీ సోడాలు కనుమరుగయ్యాయి. కానీ, అదే సోడా కొత్తదనంతో పునర్దర్శమిచ్చింది!మారుతున్న వ్యాపారానికి అనుగుణంగా రంగులద్దుకుని కొంగొత్త పోకడలు పోతూ మార్కెట్‌లో కనిపిస్తోంది!! గతంలో ప్రత్యేకంగా తయారు చేసిన గాజు సీసా తయారీలోనే గోళీ ఉండేది. దానిపై రబ్బరు వాచర్ ఏర్పాటు చేసి సగం వరకూ నీళ్లు పోసి మెషీన్ ద్వారా గ్యాస్ ఎక్కించి, సోడా తయారు చేసేవారు. దీనికి ఒక వ్యక్తి పూర్తిస్థాయిలో కష్టపడాల్సి వచ్చేది. మెషీన్‌పై సోడాలు తయారు చేయడం కొన్ని సమయాల్లో ప్రమాదాలకు దారి తీసేది.రానురానూ కొత్త రకం యంత్రాలు అందుబాటులోకి రావడంతో సోడాతో పాటు డ్రింక్‌లు సైతం నిమిషాల్లో తయారవుతున్నాయి. గతంలో వచ్చిన యంత్రాలు (సోడాహబ్‌లు) సీసాలతో పని లేకుండా కేవలం గ్లాసులు మాత్రమే ఉపయోగించడంతో ఎలాంటి ప్రమాదాలు లేకపోగా, త్వరితగతిన తయారువుతుండడంతో ఎక్కువ మంది వాటిపై మొగ్గు చూపారు. దీంతో అప్పటి వరకూ అందుబాటులో ఉన్న గోళీ సోడా కనుమరుగైంది. గ్రామీణ ప్రాంతాల్లో కీచ్‌మంటూ శబ్దాలు వినిపించగానే గోళీ సోడా తాగుతున్నారనుకొనేవారు. ప్రత్యేకంగా తయారు చేసిన బండ్లపై సోడాలు అమ్ముతూ అనేక మంది ఉపాధి పొందేవారు. ప్రస్తుతం వారందరూ కనిపించకుండాపోయారు. వారి స్థానంలో కొత్త ట్రెండ్‌లో వచ్చిన గోళీ సోడాలు ప్రస్తుతం బేకరీలు, హోటళ్లు, కిరాణా షాపుల్లో విక్రయిస్తున్నారు.

### గోళీ సోడాలకు భలే గిరాకీ

ప్రస్తుత ప్రపంచంలో పాత వాటికి కొత్త రంగులు వేసి మార్కెట్‌లోకి తీసుకువస్తే అదే నయా ట్రెండ్‌గా మారిపోతుంది. గోళీసోడా కొత్త రకంతో మార్కెట్‌లోకి వచ్చేసింది. పాత సోడాకు కొత్త రంగులు కలిపి ఆకర్షణీయంగా తయారు చేసి, మార్కెట్‌లోకి తీసుకురావడంతో అందరూ వాటిని ఆస్వాదించడానికి ఉవ్విళ్లూరుతున్నారు.

పూర్వం పది పైసల నుంచి ప్రారంభమైన గోళీ సోడాలు రూ.1 వరకూ అమ్మకాలు జరుగగా, ప్రస్తుతం కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన ప్లాస్టిక్ రంగుల సోడా సీసా ధర రూ.10కి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో ఎక్కువ మంది గోళీసోడాలను తాగేందుకు ఆసక్తి కనబర్చుతున్నారు.

### ఆ గోళీ సోడా టేస్టే వేరు..

మార్కెట్లోకి ఎన్ని కూల్‌డ్రింక్‌లు వచ్చినా గోళీ సోడా టేస్టే వేరు. గోళీ సోడా సీసాను ఒక్కసారి దమ్ముపడితే దాహం తీరేది. ఇన్ని రోజులు గోళీ సోడాలు కనిపించలేదు. ఇప్పుడిప్పుడే దుకాణాల్లో మళ్లీ కనిపిస్తున్నాయి. మునుపటంత టేస్టు లేకున్నా గోళీ సోడా తాగిన ఫీలింగైతే వస్తుంది. ఎండాకాలంలో కూల్‌డ్రింక్స్ కన్నా గోళీ సోడానే నయం. దామెర భిక్షపతి,ఆర్టీసీ, రిటైర్డు డ్రైవర్, మద్దూరు

### గోళీ సోడాలే బాగా అమ్ముడుపోతున్నయి..

ఎండాకాలంలో జనం సోడాలను బాగా తాగుతున్నారు. ఇతర కూల్‌డ్రింక్స్ కన్నా ఎక్కువగా గోళీ సోడాలే ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. ప్రధానంగా కూలీలు, రైతులు, యువకులు గోళీ సోడాలకు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నారు. మా షాపులో రోజుకు వందల సంఖ్యలో గోళీ సోడాలు అమ్ముడుపోతున్నాయి. మహ్మద్ అన్వర్ అలీ, కూల్‌డ్రింక్స్ షాపు యాజమాని, మద్దూరు

# మీ తాత ముత్తాతల జ్ఞాపకాలను ఎంతవరకు పదిలంగా దాచారు?



మా తాతలు నేతులు తాగారు. మా మూతులు వాసన చూడండనేది ఎగతాళిగా అనే మాట. అయినా, తాతల కీర్తిని చెప్పుకోవడం తప్పెలా అవుతుంది? పిల్లకాకికి తల్లికాకే గొప్ప. ఆ గత వైభవాల జ్ఞాపకాల మూట విప్పి చెప్పడమే కాదు, వాటిని పదికాలాలు పదిలం చేయాలని ఆరాటపడుతున్నారు కొందరు. పుస్తకాలు, వీడియో డాక్యుమెంటరీలు, ఫొటో ఆల్బమ్‌లతో నిన్నటి జ్ఞాపకాలన్నీ పేర్చుకుంటూ ఘనంగా వారసత్వ కథలు చెప్పుకొంటున్నారు!

గతం.. తీయని జ్ఞాపకం. నడిచివచ్చిన దారుల మీద మనిషికెంతో ప్రేమ! మనం పుట్టి పెరగకున్నా మన తాతముత్తాతల ఊరివాళ్లు తారసపడితే ఎక్కడలేని అభిమానం పొంగుకొస్తుంది. 'మన' అనే భావన గుండెల్లో పొంగుతుంది. తాతలు కట్టిన మండువా ఇళ్లు, ఆనాటి కచ్చురం, నాన్న పెళ్లి ఫొటోలు, మనం ఆడుకున్న ఆటబొమ్మలు.. తారసపడగానే ఠక్కున ఆగిపోతాం. కదిలే కాలాన్ని ఆపేసి.. గతాన్ని కాసేపు అనుభవంలోకి తెచ్చుకుని, మళ్లీ వర్తమానంలోకి వచ్చేస్తాం. 'మీ ప్రయాణాలు సరే.. మీ తాతలు మీకు వారసత్వంగా ఇచ్చిన జ్ఞాపకాలను తరువాతి తరాలకు ఇచ్చే ప్రయత్నమేదైనా చేస్తున్నారా?' అని అడుగుతున్నది సమ్రతా సల్వాన్ దివాన్. 'మా పెద్దల ముచ్చట ఆమెకెందుకు?' అనేగా సందేహం. మీ జ్ఞాపకాలు పదిలం చేసి, వాటి వెనకున్న కథలన్నిటినీ తవ్వితీసి ఓ మంచి పుస్తకం వేస్తానంటున్నదామె. 'ఆత్మకథలు రాయడానికి గొప్పవాళ్లే కావాల్సిన అవసరం లేదు. గుప్పెడు గుండెల్లో చెప్పాల్సిన కథలేవైనా ఉంటే నన్ను కలవండి. మీ ప్రేమనంతా అక్షరాల్లోకి ఒంపి చక్కని కథగా మలచి మీ తర్వాత తరాలకు అందజేస్తాను' అంటున్నదీ డాక్యుమెంటరీ మేకర్. పాత ఫొటోలు, నిన్నటి ఇళ్లు, వాడి వదిలేసిన వస్తువులు, వాహనాలు, సేకరించిన పుస్తకాలు, దాచుకున్న నగలు.. ఆ సమాచారమంతా ఇస్తే చాలు. ఈ ప్రాజెక్ట్‌కు ఆమె పెట్టుకున్న పేరు 'ఫ్యామిలీ ఫేబుల్స్'

### మా ఇంటి చిత్రం

ఈ ప్రయాణం అనుకోకుండా మొదలైందని చెబుతారు సమ్రతా సల్వాన్. 'మా కుటుంబం దేశ విభజన సమయంలో పెషావర్ నుంచి ఢిల్లీకి వలస వచ్చింది. ఆ విభజన గాథలు వింటూ



పెరిగాను. మా తాత, నానమ్మ 2015లో చనిపోయారు. వాళ్ల మరణంతో ఎన్నో జ్ఞాపకాలు కోల్పోయాను. అప్పటినుంచి పెద్దవాళ్ల జ్ఞాపకాల్ని నమోదు చేయడం మొదలుపెట్టాను' అంటుందామె. ఆ సమాచారంతోనే సమ్రత కుటుంబం ఓ పుస్తకం ప్రచురించింది. ఇతరులు కూడా వారివారి కుటుంబ జ్ఞాపకాలను పదిలపరుచుకునేందుకు సహకరిస్తున్నది. కుటుంబ గాథలు సేకరించడం, వాటిని ఒక క్రమపద్ధతిలో పేర్చడం, చక్కని కథగా మలచడం ఈ ప్రాజెక్టులో తొలిదశ. అవసరమైన ఫొటోలను సేకరిస్తుంది. ఆ తర్వాత అందమైన పుస్తకంగా ముద్రిస్తుంది. ఎదుటివారి ఆసక్తిని బట్టి వీడియోలూ రూపొందిస్తుంది. ఇంట్లోని ప్రతి పాత వస్తువునూ ముందేసుకుని కూర్చుని.. దానికి సంబంధించిన అన్ని వివరాలూ సేకరిస్తుంది సమ్రత. ఆ వివరాల ఆధారంగా కథనం అల్లేస్తుంది. ఇప్పటివరకు 42 కుటుంబ జ్ఞాపకాలను గాథలుగా చెప్పే అవకాశం వచ్చిందంటారు ఆమె.

### ఏడుతరాలు

దీపక్ గుప్తా వయసు అరవై ఒకటి. తన తండ్రి కుటుంబం దేశ విభజన సమయంలో.. సెప్టెంబరు 1947న లాహోర్ విడిచి మనాలి ప్రాంతానికి వలస వచ్చింది. గుప్తా తన తండ్రి రాసిన అసంపూర్ణ రాత ప్రతులను విశ్లేషించడం మొదలుపెట్టాడు. తమ కుటుంబ సభ్యుల దగ్గర ఉన్న పూర్వికుల ఉత్తరాలు, ఫొటోలను సేకరించాడు. తమ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన క్రమాన్ని అందరికీ చెప్పాలనుకున్నాడు. ఇలాంటి కుటుంబ కథలను సేకరించి, విశ్లేషించి రికార్డు చేసే 'పాస్ట్ పర్ఫెక్ట్' సంస్థ సహకారంతో ఆ పని మొదలుపెట్టాడు. మొత్తానికి ఆరు తరాల పూర్వికులను గుర్తించాడు. తమ పూర్వికులు ప్రథమ



స్వాతంత్ర్య సంగ్రామంలోనూ పాల్గొన్నారని తెలుసుకున్నాడు. వారిలో ఒకరిని బ్రిటిష్ అధికారిపై బాంబు విసిరిన నేరానికి ఉరి తీశారనీ రికార్డుల ద్వారా తెలిసింది. తమ నానమ్మ లండన్ వెళ్లి ఓరియంటల్ స్కూల్ ఆఫ్ ఆఫ్రికన్ స్టడీస్‌లో చదివినట్లుగా తెలుసుకున్నాడు. నాలుగు భాగాలుగా వచ్చిన ఆ పుస్తకం గుప్తా కుటుంబాన్ని జ్ఞాపకాల్లోనే కాదు సంతోషాల్లోనూ ముంచెత్తింది!

### కలకత్తా హౌస్!

ఆనవాళ్లు కోల్పోతున్న భవనాలను రేపటి తరానికి పరిచయం చేయడం కోసం.. మనీశ్ గోల్డర్ తన స్నేహితులు సిద్ధార్థ హజ్రా, శయన్ దత్తాతో కలిసి 'కలకత్తా హౌస్' పేరుతో ఇన్‌స్టాలో ఓ ప్రాజెక్ట్ మొదలుపెట్టాడు. కలకత్తా వీధుల్లో నడుస్తూ పాతకాలపు ఇళ్లను ఫొటోలు, వీడియోలు తీశాడు. ఈ సందర్భంలోనే ఒక నాటక కళాకారిణి వీళ్లను కలిసింది. 200 ఏళ్ల నాటి తమ పూర్వికుల ఇల్లు అయిన 'బారిస్టర్ హౌస్' విశేషాలను ఫొటో డాక్యుమెంట్ చేయాలని అడిగింది. ఆ ముగ్గురూ.. సంతోషంగా కలకత్తా హౌస్ తరపున బారిస్టర్ హౌస్ కథను డాక్యుమెంట్‌గా వెలువరించారు.

# పెద్ద అందగత్తెలకు..



ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.

అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే





చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరించే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలుసృష్టిస్తుంటారు.సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో%ొా% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి అనేస్తున్నారు అతివలు.

# బండి రమేష్ సేవా సంస్థ ఆధ్వర్యంలో బస్సు పాసులు పంపిణీ

- పేద విద్యార్థులను ప్రోత్సహించడంలో బండి రమేష్ సేవా సంస్థ కృషి అమోఘం
- ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీలత
- సమాజసేవలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలి



శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) చందానగర్లోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం స్కూలు విద్యార్థులకు బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని బండి రమేష్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీలత,సరస్వతి విద్యా మందిర్ హెడ్మాస్టర్ అరుణ,అసిస్టెంట్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ లత,హెడ్మాస్టర్ అరుణలు మాట్లాడుతూ.. భావిభారత పౌరులైన విద్యార్థిని,విద్యార్థులకు బండి రమేష్ సేవా సంస్థ ఆధ్వర్యంలో బస్సులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.వారు సమాజంలోని పేద,బడుగు, విద్యార్థులకు చేస్తున్న సహాయం,అందిస్తున్న సహకారం అమోఘం అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమ వంతు సహాయం పేద విద్యార్థులకు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కేజీ టు పీజీ విచిత్ర నిర్బంధ విద్యతోపాటు విద్యార్థులను రేపటి పౌరులుగా,సమాజంలో కీలక శక్తిగా తీర్చిదిద్దేందుకు ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. అందులో భాగంగా తన వంతు సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,బస్సు పాసుల పంపిణీ,స్కాలర్షిప్,లు అందించి వారికి తన వంతు ప్రోత్సాహం అందిస్తున్నానని అన్నారు. ప్రతి విద్యార్థిని,విద్యార్థులు,ఈ అవకాశానందిపుచ్చుకొని పెద్ద చదువులు చదివి దేశానికి రాష్ట్రానికి తమ సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గంగారం సంగారెడ్డి, నర్సింగరావు, రవీందర్రావు,కాకర్ల అరుణా, సత్యరెడ్డి,సిల్వర్ మనీష్, పద్మ,మోహిని,తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుడికి ఆర్థిక సహాయం

-జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) జనసేన కార్యకర్త కు ఆ పార్టీ శేరిలింగంపల్లి నాయకులు అండగా నిలిచారు. హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో నివాసం ఉంటున్న రాజేష్ గౌడ్ ఇంట్లో బుధవారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న పరికరాలు,వివిధ వస్తువులు,సామాగ్రి,కాలి బూడిదయ్యాయి.విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి,రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలిచారు.

ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్త ఎదురుగట్ల రాజేష్ గౌడ్ సామాజిక కార్యకర్త, సమాజంలో తోటి వ్యక్తులకు ఆపద వచ్చినపుడు అండగా నిలబడే మంచి వ్యక్తిత్వం ఉన్న రాజేష్ గౌడ్ ఇల్లు షార్ట్ సర్క్యూట్ కి గురవడం దురదృష్టకరమన్నారు.ఇంట్లో ఉన్న గృహపకరణాలు,ఇతర సామాగ్రి కాలిపోవడంతో ఆర్థికంగా నష్టం వాటిల్లడంతో రాజేష్ గౌడ్ కు అండగా నిలిచేందుకు మాధవరెడ్డి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.తోటి వ్యక్తులకు ఆపద వచ్చినప్పుడు మనం అందించే సహాయం వారికి ఎంతో మనో ధైర్యాన్ని ఇస్తుందన్నారు.కార్యక్రమంలో జనసేన వీర మహిళ నాగలక్ష్మి, నాయకులు అరుణ్ కుమార్, కళ్యాణ్, చక్రవర్తి, హనుమంతు నాయక్, ఉపేంద్ర, శివ, అభిరామ్, సాజిద్, గాంధీ, రఘు, సాయి ,కిషోర్, సాంబ ,సంతోష్, తదితరులు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన చల్లా నారాయణ రెడ్డి



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) కొయ్యూరు గ్రామ వాస్తవ్యులు బండారి మల్లయ్య గారీ కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి, వారు త్వరగా కోలుకోవాలని వారికీ వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం అందజేత అనంతరం పావురాల పెద్ద ఓదెలు ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆడేం లక్ష్మి కుమార్తె శృతి పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం కొయ్యూరు గ్రామ పంచాయితీ పరిధి పి.వి నగర్ కి చెందిన గందె నర్సయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేత గుంటి రాజయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేత .వడ్ల పోషయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ధైర్యం చెప్పి,వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. పలు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరదల వలన నష్టపోయిన ప్రతి ఒక్క అన్నదాతను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

సర్పంచ్ సముద్రాల రమేష్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని ముత్తారం లోని ఖమ్మం పెల్లి రైతులపొలాల్లో పెట్టిన ఇసుక మేటలను తొలగించాలని.వెంటనే విద్యుత్ పనులను పునరుద్ధరణ చెయ్యాలని రహదారుల బాగు చేసి స్కూల్ పిల్లలకు బస్సుసౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విన్నపం చేస్తున్నాముగత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మానేరునది ఉప్పొంగి వరద ముంపుకు గురై పంట పొలాలు మునిగిపోయినవి ఖమ్మంపల్లి మానేరు వాగు వరద తాకిడికి గురై రైతులుకు ఎంతో నష్టం జరిగినది పంట పొలాలను వరదలు ముంచెత్తి ఇసుక మేటలు వేశాయి గతా కొంతకాలంగా పలుమార్లు పంట పొలాలను వరదలు ముంచెత్తి రైతులకు నష్టం చేసాయి ట్రాన్స్ఫార్మర్స్ పడి పోయినాయి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది రహదారులు దంస్వం అయినవి మోడల్ స్కూల్ పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఉన్న పంటలు ఎండిపోకుండా విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలి వరదల వలన ఇబ్బందులు పడ్డ రైతులకు వరద ముంపుతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా వెంటనే ఆర్థిక సహాయం అందిచాలి నష్టపోయిన ఒక్కొక్క రైతుకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రైతులు కన్నీరు పర్యంతమైనారు రైతులకు నష్టపరిహారం ఇవ్వకుంటే రాబోయే ఎలక్షన్లలో ఓటు ద్వారా బుద్ధి చెపుతామని ఆవేదనతో బాధపడ్డారు ఖమ్మం పెల్లి గ్రామ పంచాయతీలోని వైకుంఠధామం చుట్టూ వేసిన ఫెన్సింగ్ దిమ్మెలు కరెంటు వైర్లు అన్ని వరద తాకిడికి కొట్టుకొని పోయినాయి

# వరద సమయంలో ప్రాణాలు కాపాడి విశిష్ట సేవలందించారు

- గోపాలపురం బాధితుల రక్షణలో సహకరించిన మత్స్యకారులకు అభినందన
- ప్రతి ఒక్కరికి 5 వేల చొప్పున 25 వేలు పారితోషికం పంపిణీ
- అత్యవసర, విపత్కర సమయాల్లో ఆత్మరక్షణ చర్యలపై అవగాహన కల్పించాలి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్





పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) వరద ఆపద సమయంలో మత్స్యకారులు విశిష్ట సేవలు అందించారని, జిల్లాలో ప్రాణ నష్టం జరగకుండా కృషి చేశారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్ లో మంథని మండలం గోపాల్ పురం మానేరు వాగు వద్ద చిక్కుకున్న 19 మంది బాధితులను రక్షించడంలో సహకరించిన మత్స్యకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లడుతూ, వరద సమయాల్లో, ఇతర విపత్కర సమయాల్లో తమను తాము రక్షించుకునే విధంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని, తమ వద్ద ఉన్న నైపుణ్యతను ఇతరులకు తెలియజేయాలని ఆపద సమయంలో ఎలా బయట పడాలి అనే దానిపై శిక్షణ అందించాలని, భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం ఏర్పడితే ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై ప్లానింగ్ చేయాలని, మరలా కలిసి జిల్లాలో రెస్క్యూ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై చర్చిద్దామని మంథని మండలం గోపాలపురం గ్రామం మానేరు వాగు వద్ద విశిష్ట సేవలు అందించి 19 మంది ప్రాణాలను కాపాడినందుకు కలెక్టర్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మీరు కాపాడిన ఒక్క ప్రాణం వెనక వారి కుటుంబ సభ్యుల ఆనందంతో ఉన్నాయని, మీరు చేసిన పని గొప్పదని, ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తగా ఉండేందుకు, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ఆపదలో ప్రాణాలు కాపాడిన ఐదుగురు సభ్యుల కుటుంబ వివరాలు, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకార సొసైటీలలో సభ్యత్వం తీసుకోవాలని, ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వపరంగా సహాయం అందించుటకు దరఖాస్తు చేసుకోవాలని అనంతరం వరద బాధితుల ప్రాణాలను రక్షించడంలో సహకరించిన ఐదుగురు మత్స్యకారులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు, ప్రతి ఒక్కరికి 5000 రూపాయల చొప్పున చెక్కులను మొత్తం 25 వేల రూపాయల పారితోషికం అందించారు.ఈ కార్యక్రమంలో డిసిపి వైభవ్ గైక్వాడ్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమ నాయక్, మంథని ఆర్.డి.ఓ. కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, మంథని ఇంచార్జీ తహసిల్దార్ గిరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట ఎమ్మార్వో లలిత బదిలీ



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అంబర్ పేట మండల రెవెన్యూ అధికారి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సిహెచ్. లలిత బదిలీ ఆయన సందర్భంగా అంబర్ పేట మండలం మీసేవ నిర్వాహకులు ఎమ్మార్వో ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు ఎండి అజార్, ఎండి అక్తర్ పాషా, ఎండి ఇంతియాజ్, ఎండి అర్బాబ్, ప్రసాద్, శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమృత్ భారత్ స్టేషన్ లు హైటెక్ సిటీ, హాఫీజ్ పేట్ రైల్వే స్టేషన్లను

- అభివృద్ధి పనులకు కేటాయించినందుకు కృతజ్ఞతలు.
- ప్రధాని మోదీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్పేట్ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్లను అమృత భారతదేశంలోగా అభివృద్ధి పరిచేందుకు రూ.53.02 కోట్ల రూపాయలు కేటాయించి నందుకు ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్రమంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డికి చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషనులుగా ఈనెల 6న ప్రధాని మోదీ వర్చువల్ ఇనాగరేషన్ చేసి వాటిని మోడర్నైజ్ చేయనున్నట్లు తెలిపారు.మోడరైజేషన్ లో భాగంగా స్టేషన్ స్వచ్ఛత, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, ప్రయాణికులకు వెయిటింగ్ హాల్స్,అవసరమైన సమాచారాన్ని ఇచ్చే వ్యవస్థలను,ఎగ్జిక్యూటివ్ లాంచ్ స్టేషన్,ముందు వెనుక భాగంలో గార్డెన్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలోని రెండు స్టేషన్లకు నిధులు కేటాయించి అభివృద్ధి పరిచేందుకు చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, ప్రధాని మోదీ లకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి,హైదరాబాద్ వాస్తవ్యులు నరసింహరావు 1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

# రోడ్ల మరమ్మత్తులు వెంటనే ప్రారంభించండి కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఇంజనీరింగ్ అధికారులతో వర్షం వల్ల పాడైపోయిన పలు రోడ్లను పునర్ నిర్మించుట కొరకు నూతన రోడ్ల ప్రతిపాదనలను, వీలైన చోట్ల రోడ్ల మరమ్మతలను చేపట్టాలని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓల్డ్ మల్కాజ్గిరి, సర్దార్ పటేల్ నగర్, ఆర్కే నగర్, విష్ణుపురి, కృపానంద అపార్ట్మెంట్స్, ఓల్డ్ నేరేడ్మెట్, కేశవ్ నగర్, బాలరాంనగర్ భగత్ సింగ్ నగర్ తదితర చోట్ల పాడైపోయిన రోడ్లపై అంచనా వేయడం జరిగినదన్నారు. వాటికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఏఈ దీపక్, వర్కిన్స్పెక్టర్ రమేష్ లకు సూచించారు కార్పొరేటర్ శ్రావణ్.

# కొత్త ఆస్పత్రులకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలి





అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) ఉద్యోగుల సమస్యలపై చిత్త శుద్దితో పోరాటాలు చేసేది ఒక తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియనే నని రాష్ట్ర తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యునియన్ ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్ష్మి అన్నారు. బుదవారం నాడు అమీర్ పేట్ లోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయూస్ యూనియన్ నూతన బ్రాంచ్ ఆవిష్కరించిన సందర్భంలో ఆమె మాట్లాడుతు రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులలో సిబ్బంది కొరతతో పనిభారం పెరిగిందని,కొత్త ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలను ఏర్పటుతో పాటు దానికి అనుగుణంగా సిబ్బందిని నియమిస్తేనే సక్రమమైన మార్గంలో సే ప్రజలకు సేవలు అందుతాయని తెలిపారు. రెగ్యులర్ గా ఉద్యోగ నియమకాలు లేనందున అస్పత్రులలో ఖాళీలు భారీగా పెరిగాయని,దీంతో అరకొరగా ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు వీరేష్ బాబు మాట్లాడుతు గతంలో ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు చేసి ఉద్యోగుల హక్కులను సాధించుకోవడం జరిగిందని గుర్తు చేసారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎన్నో సమస్యలకు గురవుచున్నారని, ఎర్ర జండ నాడనే వాటి పరిష్కారానికి చక్కని మార్గమని తెలిపారు. ఈ సంధర్భంగా అమీర్ పేట్ ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర కోషాధికారి శాంత్ కుమార్ మాట్లాడుతు యూనియన్ కార్యక్రమాలు సక్రమంగా నిరాఘటంగా కొనసాగేందుకు సభ్యులు నెల వారి చందాలని సమయానుకూలంగా వసూలు చేసుకోవాలని సూచించారు.గ్రేటర్ హైదరాబాద్ బ్రాంచ్ కార్యదర్శి జగన్మోహన్ రావ్ మాట్లాడుతు ప్రతినెల హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగే కౌన్సిల్ సమావేశానికి బ్రాంచ్ అధ్యక్షులు, కార్యదర్శి విధిగా పాల్గోని సమావేశ నిర్ణయాలపై తమ బ్రాంచ్ సభ్యులతో చర్చించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన బ్రాంచ్ అద్యక్షులుగా సుమిత్ర, కార్యదర్శిగా వి.రాధ, కోశాధికారిగా నారాయణమ్మ తో పాటు 12 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# వర్షపాతం ప్రభుత్వ మాదుకోవాలి

## - కాసాని జ్ఞానేశ్వర్



**సనత్ నగర్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధేశాల మేరకు రాష్ట్రంలో భారి వర్షాల వల్ల ముంపుకు గురైన మహబూబాబాద్ పార్లమెంట్ లోని ములుగు నియెజకవర్గంలో కోండాయి, ప్రాజేక్ట్ నగర్, మల్యాల,పస్రా గ్రామాలలో రాష్ట్ర పార్టీ నాయకుల బృందం పర్యటించి , ఏటురు నాగారం పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులను పరామర్శించి నిత్యవసర వస్తువులు, దుప్పట్లు అందించారు. వరదల్లో మరణించిన కుటుంబాలకు 10వేల చోప్పున అర్ధిక సహయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల బృంద సభ్యులైన టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజు నాయక్, బండారి వేంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మండురి సాంబశివరావు, బిక్షపతి ముదిరాజ్, టిడిపి రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు చంద్రహస్ గార్లతో పాటు ఈ కార్యక్రమంలో మహబుబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు కోండపల్లి రాంచందర్ రావు, ములుగు నియెజకవర్గ ఇన్ చార్జీ వెంకన్న, నర్సంపేట నియెజకవర్గ కోఅర్డినేటర్ నర్సింగ రావు రాష్ట్ర కమిటీ సభ్యులు వేంకట్ నారాయణ , మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు అనంత్ రేడ్డి, రాష్ట్ర నాయకులు డా ఏ ఎస్ రావు, మహబుబాబాద్ పార్లమెంట్ కమిటీ సభ్యులు రాము ప్రేమ్ చంద్ వ్యాస్, సుర్యప్రకాష్,. దేవా నాయక్, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రాకేష్, తదితరులు పాల్గోన్నారు.

# విధులు బహిష్కరించిన డాక్టర్లు




సనత్ నగర్(ప్రశ్న న్యూస్)ఎర్రగడ్డలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో విధులు బహిష్కరించి ధర్నా చేస్తున్న డాక్టర్లు

# సనత్ నగర్ హిందూ కాలేజ్ ఫర్ ఉమెన్స్‌లో కార్గిల్ విజయ్ దివాస్



**సనత్ నగర్(ప్రశ్న న్యూస్)** సనత్ నగర్ లో గల హిందూ కాలేజ్ ఫర్ ఉమెన్స్ లో బుదవారం జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో దేశానికి విజయాన్ని అందించిన సైనికుల త్యాగాలు మరవలేనివి, వారి పోరాట స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ దేశంకోసం సేవ చేయాలని అన్నారు.ఈరోజు మనం దేశంలో సంతోషంగా ఉన్నాం అంటే మన కోసం 24 గంటలు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పహారా కాస్తు మనల్ని రక్షిస్తున్న సైనికులే కారణమని పేర్కొన్నారు.నాడు కార్గిల్ యుద్ధంలో దేశం ఎందరో మంది సైనికులను కోల్పోయినప్పటికి దేశంకోసం వీరోచిత పోరాటం జరిపి వారి ప్రాణాలను ప్రాణంగా పెట్టి దేశాన్ని కాపాడారని నేడు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశం కోసం ఆత్మ సమర్పణ చేసిన వీర సైనికులకు నివాళిగా “ మేరీ మాటి - మేరీ దేశ్ “ అనే కార్యక్రమం ద్వారా “ ఏక్ భారత్ - శ్రేష్ట్ భారత్ “ కు చిహ్నంగా “అమృత్ వాటిక” పేరుతో స్థూపాన్ని ఏర్పాటు చేయనున్నాట్లు తెలిపారు.అంతే కాకుండా త్రివిధ దళాల్లో అనేక విప్లవాత్మక మార్పులకు ప్రధాని శ్రీకారం చుట్టారని, ప్రస్తుతం అగ్నివీర్ పథకం ద్వారా సైనికులుగా చేరేందుకు భారత ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని రక్షణ రంగంలో మహిళల సత్తా చాటాలని కోరారు. అనంతరం ఎన్సిసి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందించారు.

# ఎన్నికల్లో బీసీ జనాభా ప్రకారం టికెట్లు ఇవ్వాలి



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికలలో పోటీ చేసేందుకు బీసీలంతా సమయత్వం కావాలని చెప్పేసి జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి వెలుపునిచ్చారు.బీసీల జనాభాను పరుగు తీసుకొని అసెంబ్లీ స్థానంలో కేటాయించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకులభరణం కృష్ణమోహనరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జనాభా 60శాతంఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని కేంద్ర ప్రభుత్వం కులాల వారిగా జనాభా ఘనంగా చేపట్టకుండా బీసీల భవిష్యత్తు చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో స్వల్ప జనాభా గల సామాజిక వర్గంలో అధిక పదవులు కేటాయిస్తున్నారని విమర్శించారు తెలంగాణ ఉద్యమంలో బీసీలదే కీలక పాత్ర ప్రొఫెసర్ జయశంకర్ నుంచి శ్రీకాంత్ చారి వరకు అందరూ బీసీలే అన్నారు.కమిషన్ ను కలిసి కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ యూత్ అధ్యక్షులు రూబిన్ గౌడ్, జేమ్స్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ముగిసిన వాహనాల వేలం

**జగిత్యాల** జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడి, తీసుకుపోని వాహనాలను బుధవారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో డీఎస్పీ వెంకటస్వామి,యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు...ఈ వేలం పాటలో మొత్తం 70 వాహనాల ను 9 స్లాట్స్ గా విభజించి వేలం పాట నిర్వహించారు..ఈ వేలంపాట ద్వారా 7,40,000, ఏడు లక్షల నలభై వేల రూపాయలు రావడం జరిగిందని, ఈ వేలం నిర్వహణ ద్వారా వచ్చిన రూపాయలు మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని డీఎస్పీ వెంకటస్వామితెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు,ఆర్ ఎస్సై లు కృష్ణ ,వినోద్ రెడ్డి, కొనుగోలుదారులు ఈ వేలం పాటలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో నుండి ముగ్గురు మహిళల నుండి పర్సులు చోరి

**నూజివీడు** నూజివీడు ఆర్టీసీ డిపోలో దొంగలు మహిళలను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పాడ్డారు. నాన్ స్టాప్ కౌంటర్ వద్ద టిక్కెట్లు తీసుకుని బస్సు ఎక్కుతున్న క్రమంలో దొంగతనం జరిగినట్లు బాధితులు అంటున్నారు. ముగ్గురు మహిళల వద్ద నుండి రెండు బంగారు ఉంగరాలు, 33,800 నగదు చోరీకి గురైనట్లు వాపోతున్నారు. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.

# గుడివాడలో వందలాదిమంది రైతుల ర్యాలీ

**- నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి**

**- కౌలు రైతులకు చేయూతనివ్వాలి**

**- తెలుగుదేశం పార్టీ నాయకులు పెనిగండ్ల రాము**

**గుడివాడ :** కృష్ణాజిల్లా గుడివాడలో వందలాదిమంది రైతులతో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము రోడ్డెక్కారు. అకాల వర్షాలకు గుడివాడ నియోజకవర్గంలో ముంపు బారిన పడి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతుల పక్షాన ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించే కార్యక్రమానికి వెనిగండ్ల పిలుపునిచ్చారు. దీంతో నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు, నందివాడ, గుడివాడ రూరల్ మండలాలకు చెందిన వందలాదిమంది రైతులు మంగళవారం గుడివాడ బైపాస్ రోడ్ లోని వెనిగండ్ల కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడినుండి రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయానికి వెనిగండ్ల పాదయాత్రగా బయలుదేరారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో పద్మావతిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతుల కష్టాలను వెనిగండ్ల ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. పంట నష్టం అంచనాలకు సంబంధించి గ్రామాల్లో వీఆర్వోలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తెలను తాకాటుపెట్టి వ్యవసాయం చేస్తున్నామని, ముంపు బారిన పడి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ పంట పొలాలు ముంపునకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 15 రోజులు గడుస్తున్నా ఎవరూ స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు.గుడివాడ నియోజకవర్గంలో కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. దాదాపు 15 గ్రామాల్లో పంట పొలాలు ఇంకా వరద నీటిలోనే మునిగి ఉన్నాయన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియను ఇప్పటివరకు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. కౌలు రైతులతో సహా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 15 వేల చొప్పున నష్టపరిహారాన్ని అందించాలన్నారు.డ్రైన్లలో తూడు, గుర్రపు డెక్కను ప్రాధాన్యత క్రమంగా భావించి తొలగించాలన్నారు. నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. వారం రోజుల్లోగా స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెనిగండ్ల హెచ్చరించారు. రైతు నాయకుడు ఎర్నేని నాగేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వమే రైతులను నట్టేట ముంచేసిందన్నారు. కాల్వల్లో, డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టకపోవడం వల్లే పంట నష్టం జరిగిందన్నారు. 500 మిల్లీమీటర్ల వర్షం పడినప్పుడు కంటే 140 మిల్లీమీటర్ల వర్షానికి భారీ నష్టం వాటిల్లిందన్నారు. రైతు వ్యవసాయం వదిలే పరిస్థితికి వస్తే పెను ప్రమాదం తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు రైతాంగానికి అండగా నిలబడాలని ఎర్నేని నాగేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు.

# త్వరలో బీసీల ఆత్మగౌరవం భారీ సభ

**కాకినాడ** బి.సి.ల ఆత్మగౌరవం పేరుతో త్వరలోనే భారీ ఎత్తున సభ నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు బి.సి. నాయకులు తెలిపారు. కాకినాడ శశికాంత్ నగర్ లో గల తెలుగు జనతా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది.

సమావేశంలో పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి రాజేశ్వరరావు, పంపన రామకృష్ణ, గింజాల నాగేశ్వరరావు, గోడి సత్తిబాబులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలోనే బి.సి.లకు న్యాయం జరిగిందన్నారు. అందుకు నిదర్శనం కర్రి పద్మశ్రీ, బందన హరి, పసుపులేటి వెంకటలక్ష్మి, పి.పి.లు పిల్లి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్, అన్నారు. త్వరలో నిర్వహించనున్న బి.సి.ల ఆత్మగౌరవం పేరుతో త్వరలోనే భారి ఎత్తున సభ నిర్వహించి పదవులు వచ్చిన బి.సి.లతో పాటు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ని ఘనంగా సత్కరించనున్నట్లు వెల్లడించారు. ఈసమావేశంలో బి.సి. నాయకులు వాసంశెట్టి బీమరాజు, మాజీ కౌన్సిలర్ ఎల్లబోయిన చిన్నా, సీనియర్ జర్నలిస్ట్ అనసూరి చిన్నబాబు, నాయకులు స్వయంవరపు అప్పలస్వామి, పాలిక సూరిబాబు, మేడిశెట్టి రమణరాజు, గుత్తుల రమణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్వా రైతుల సభ

**పాలకొల్లు** పాలకొల్లు నరసాపురం ఆచంట నియోజకవర్గాల పరిధిలో ఇటీవల ఏర్పడిన జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాజీ ఏఎంసీ ఛైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ గవర్నమెంట్ తరఫునుండి ప్రాసెసింగ్ ప్లాంట్,ఫీడ్ కంపెనీలతో రైతు సంఘానికి ఒక సమావేశం ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వటం జరిగిందని దానికి అనుగుణంగా నిన్న 31 వ తారీకు కాకినాడలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సమావేశంలో ప్రస్తుతం ఆక్వారైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మార్కెట్ ధర లేకపోవడం వల్ల సమస్యలపై చర్చించడం జరిగిందని ఆ సమావేశాన్ని అప్సర వైస్ ఛైర్మన్ రఘురాం గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని గాంధీ భగవాన్ రాజు తెలిపారు రైతుల సమస్యల దృష్ట్యా రొయ్యల కౌంట్ ఆధారంగా ధరలు
నిర్ణయించడం ఆ ధరలను ఎప్పటికప్పుడు రైతులకు సంఘం ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో బోణం నరసయ్య, మేడిది జాన్సన్ రాజు, కోడి విజయభాస్కర్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు

# శుక్రవారం మదనపల్లెకు రానున్న చంద్రబాబు నాయుడు

**మదనపల్లె** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 4వ తేదీన అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రాంతంలో పర్యటించినున్నారని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలియజేశారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో టిడిపి నాయకులు నాగూర్ వలి, గిరీష్, బాలు, నవీన్ చౌదరి, సుమంత్, షంషీర్, వినోద్, హరి, వరుణ్, రఘుపతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లె ప్రాంతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజలకు తెలియజేయడానికి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల నాలుగో తేదీన మదనపల్లెకు రానున్నారని తెలిపారు. ఈ పర్యటనలో హంద్రీనీవా కాలువను పరిశీలించి, పట్టణంలో పర్యటించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని చెప్పారు. కావున ప్రజలు, టీడీపీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రైస్తవుల శాంతి ర్యాలీ

**మదనపల్లె** మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అమానవీయ సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని సిఎస్ఐ చర్చి పాస్టర్ శ్యాముల్ వరకుమార్ తెలిపారు.

నేడు మదనపల్లె పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుండి పట్టణ ప్రధాన వీధుల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్, పాస్టర్లు, క్రైస్తవులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలు అమానవీయమైనవని ఆవేదన చెందారు. మహిళల పై అక్కడ జరుగుతున్న ఆకృత్యాలు ఆగాలని ప్రార్థనలు చేయడం జరిగిందని అన్నారు.

# కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని పది లక్షలకు పెంచాలి



**జడ్చర్ల :** డిజిటల్ లేబర్ కార్డు కలిగిఉన్న భవననిర్మాణ కార్మికులకు పలు ప్రమాదఆకరమైన వ్యాధులకు రోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రకటించడాన్ని బీసీ సేన తరఫున స్వాగతిస్తున్నట్లు బీసీ సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఆకుల చంద్రమౌళి తెలిపారు. జడ్చర్ల మండల విద్యావానుల కేంద్రం ఆవరణలో బిసి సేన ముఖ్య నాయకులు సమావేశంలో బీసీ సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ అద్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సురభి విజయ్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో అత్యంత నిరుపేదలే పని చేస్తారని కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని పది లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల కుమార్తెల పెళ్లిలకు రాష్ట్ర ప్రభుత్వం 30 వేల రూపాయల నుండి లక్ష యాభై వేల రూపాయలకు పెంచాలని, పని ప్రదేశంలో కార్మికునికి ఏదైనా ప్రమాదం జరిగితే ఉచిత చికిత్స తో పాటు ఐదు లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలని , కార్మికుల పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా చదివించాలని చదువు పూర్తి చేసిన యువతకుఉపాధి కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీసీసేన నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలింగం పేట్ శేఖర్, మండల అధ్యక్షులు బొల్లె మోని నిరంజన్, కార్మిక విభాగం మండల అధ్యక్షులుఆకుల చంద్రమౌళి,జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, కట్ట మురళి మండల కార్యదర్శి సురభి రఘు,రమేష్,సురభి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

**- పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జగదాంబ డిమాండ్**

**హైదరాబాద్ :** భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గారికి భారతరత్న ఇవ్వాలని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జగదాంబ డిమాండ్ చేశారు. బుదవారం పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మారక సభలో పింగళి వెంకయ్య గారికి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు జగదాంబ మాట్లాడుతూ పింగళి వెంకయ్య జయంతిని వంద సంవత్సరాలు పూర్తి చేసిన ఘనత తమ ట్రస్ట్ కే చెందుతుందని తెలిపారు జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవం అయిన 1921 సంవత్సరంమార్చ్ 31 నుండి ఏప్రిల్ రెండు వరకు ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని ఆమె కోరారు అంతేకాకుండా దాతలు ముందుకు వచ్చి ఈ యొక్క ట్రస్టు చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి ట్రస్ట్ ఛైర్మన్ జగదాంబ ని ఫోన్లో పరామర్శించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఐజాక్ రాజ్ మరియు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మరియు ట్రస్టు సభ్యులు సీతారత్నం నాదెళ్ల అన్నపూర్ణ శ్యామలరావు మేఘన శ్రీకాంత్ అనుదీప్ సాయికిరణ్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ నిరసన ప్రదర్శనలకు సుప్రీంకోర్టు అనుమతి



**న్యూఢిల్లీ :** హర్యానాలోని నుహ్ జిల్లాలో జరిగిన మత ఘర్షణలను నిరసిస్తూ ఢిల్లీ నగరంలో నిరసన ప్రదర్శనలను నిర్వహించేందుకు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్‌లకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే నగరంలో జరిగే ప్రదర్శనలలో విద్వేష ప్రసంగాలు, హింసాత్మక సంఘటనలు లేకుండా జాగ్రత్త వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ నిరసన ప్రదర్శనలను నిలిపేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీ భట్టి ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది.ఈ పిటిషన్‌ను జర్నలిస్ట్ షహీన్ అబ్దుల్లా దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ అడ్వకేట్ సీయూ సింగ్ వాదనలు వినిపించారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 23 చోట్ల నిరసన ప్రదర్శనలను నిర్వహిస్తామని వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ప్రకటించాయని తెలిపారు. ఈ ప్రదర్శనలను నిలిపేయాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు చెప్తూ, ఈ నిరసన ప్రదర్శనలను నిలిపేసేందుకు నిరాకరించింది. ఈ ప్రదర్శనల్లో విద్వేష ప్రసంగాలు చేయకుండా, హింసాత్మక సంఘటనలకు పాల్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఢిల్లీలో శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది, తదుపరి విచారణ ఈ నెల 4న జరుగుతుందని తెలిపింది.హర్యానాలోని నుహ్ జిల్లాలో వీహెచ్‌పీ తదితర సంస్థలు నిర్వహించిన జలాభిషేక యాత్రను జూలై 31న ఓ వర్గం వారు అడ్డుకునేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే. వందలాది మంది దుండగులు ఈ యాత్రపైకి దాడి చేసి, రాళ్లు రువ్వారు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను, వాహనాలను తగులబెట్టారు. పోలీస్ స్టేషన్ గోడను ధ్వంసం చేశారు. ఈ హింసాత్మక ఘర్షణల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, 116 మంది గాయపడ్డారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిందని హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, హోం మంత్రి అనిల్ విజ్ ఆరోపించారు.

# మన్యంలో విజయవంతంగా జగనన్న సురక్ష

**పార్వతీపురం** పార్వతీపురం మన్యం జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలు వెల్లడించారు. 350 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలంలో రెండు బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి రోజు రెండు చొప్పున శిబిరాలను నిర్వహించామని ఆయన చెప్పారు. జిల్లాలో అన్ని కుటుంబాలను వాలంటరీ, ఇతర సిబ్బంది సర్వే చేసి, ప్రభుత్వ పథకాలను వివరించారని ఆయన చెప్పారు.

దళిత గర్భవతిని చంపుతనాన్ని బెదిరించిన ఫారూఖ్ ను కఠినంగా శిక్షించాలి

# కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్** భాగ్యనగర్ జిల్లా బీజేపీ నాయకులు బుధవారం నాడు మలక్ పేట పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి దళిత మహిళకు ఆమె భర్తకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మలక్పేట్ తీగలగూడకు చెందిన విజయ్, విజయ భవాని లు దంపతులు. 20 రోజుల క్రితం విజయ్, ఫారూఖ్ ల మధ్య గొడవ జరిగింది. విజయ్ మలక్పేట్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కానీ పోలీసులు ఫారూఖ్ పై కేసు నమోదు చేయలేదు. ఫారూఖ్ గర్భవతైన విజయ భవాని ని నా పై ఫిర్యాదు చేస్తానంటావా చంపేస్తానంటూ బెదిరించాడు. మళ్ళీ భాదితులు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఆమె భర్త విజయ్ పోలీసు స్టేషన్ లోనే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. కనీసం పోలీసులు హాస్పిటల్ కు కూడా పంపించలేదని. నేను స్వయంగా ఆటోలో ఉస్మానియా హాస్పిటల్కు తీసుకెళ్లిన అన్ని బిజెపి నాయకులకు చెప్పి వాపోయింది. దింతో బిజెపి నాయకులు పోలీసు స్టేషన్ ముందు బైఠాయించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సి కమిషన్ ను కూడా ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుభాష్ చందర్ జీ, సంరెడ్డి సురేందర్ రెడ్డి, సహదేవ్ యాదవ్, సందడి సురేందర్ రెడ్డి, నిరంజన్ యాదవ్, వినోద్, దశరథ్ లక్ష్మి, వీరెందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ గులాబీ నాయకుల్లో తీవ్ర మనోవేదన

ఽసీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి.

### మనోవేదనలో నేతలు

ఎన్నికల్లో గెలువాలన్నా ప్రత్యర్థి పార్టీలను బలహీనం చేయాలన్నా బలమైన నేతలను చేర్చుకోవాలనేది కేసీఆర్ ప్రణాళిక. దీనినే ఆయన ప్రతీ ఎన్నికల సమయంలో అనుసరించే విధానం. అయితే చేర్చుకునే సందర్భంలో నేనున్నానని భరోసా ఇస్తున్న కేసీఆర్ చేరిన తర్వాత కనీసం కలిసేందుకు కూడా సమయం ఇవ్వడం లేదని పలువురు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ పరిస్థితి ఏంటని మనో వేదనతో అతర్మధనం చేసుకుంటు లోలోన కుమిలిపోతు, అనవసరంగా బీఆర్ఎస్‌లో చేరామని పలువురు నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

### కేసీఆర్ కంటపడేందుకు నేతల తహతహ

ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికలకు మరో నాలుగు నెలల గడువు ఉండటంతో కొందరు నేతలు స్వచ్ఛంద సేవా సంస్థల పేరుతో సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తే మరికొందరు కేసీఆర్ చుట్టు ప్రదక్షిణాలు చేసే పనిలో ఉన్నారు. దీనిలో భాగంగానే కేసీఆర్ సభ ఎక్కడ ఉంటే ఉంటే అక్కడికి వెళ్లి ప్రసన్నం చేసుకుంటు దొర కంట్లోపడేందుకు తహతహ లాడుచున్నారు. అయితే వీరికి కేసీఆర్ టికెట్ గానీ, నామినేటెడ్ పదవి గానీ ఇచ్చి వారికి గుర్తింపు ఇస్తారా లేద సర్వేల ఫలితాలు అనుకూలంగా రాలేదని మొండి చెయ్యి చూపుతారా అనేది వేచి చూడాలి. పార్టీలో టికెట్ అడిగే ధైర్యం ఏ నాయకుడికీ ఉండకపోగా కేసీఆర్ కరుణించినప్పుడే నేతలకు పదవులు దక్కుతాయని, చేరికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేస్తారోనని నేతలు తీవ్ర మనోవేధనకు గురవుచున్నారు. మరి వీరందరిని కేసీఅర్ ఎలా సంతృప్తి పరుచుతాడో వేచిచూడాల్సిందే.

# హర్యానాలో మత ఘర్షణలు

మొత్తం ఆరుగురు చనిపోయారు. ఇందులో ఇద్దరు పోలీసులు, ఒక ఇమామ్ కూడా ఉన్నారు. వందలమంది గాయాల పాలయ్యారు. ఇటు దేవాలయాలు, అటు మసీదులను ఆందోళన కారులు ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటివరకు మత ఘర్షణలకు కారణమైనవారిని గుర్తించి 116 మందిని అరెస్ట్ చేసినట్లు హర్యానా పోలీసులు వెల్లడించారు. ఒక్క మంగళవారం రోజే ఏకంగా 41 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. నుహ్ జిల్లాలో ప్రారంభమైన ఈ మత ఘర్షణలు ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తున్నాయి. మంగళవారం రాత్రి గురుగ్రామ్‌లో అల్లర్లు చెలరేగాయి. ఈ ఘటనలతో పక్కనే ఉన్న ఢిల్లీ అప్రమత్తమైంది. ఢిల్లీతోపాటు ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్ - ఎన్‌సీఆర్‌లో కూడా ప్రభుత్వం హై అలర్ట్ జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. మరోవైపు నుహ్ జిల్లాలో విశ్వహిందూ పరిషత్ చేపట్టిన యాత్రలో ముస్లిం వర్గానికి చెందిన వారు రాళ్లు రువ్విన ఘటనకు వ్యతిరేకంగా ఢిల్లీలోని నిర్మాణ్ విహార్ మెట్రో స్టేషన్ వద్ద వీహెచ్‌పీ నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో ఆ ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా మత ఘర్షణలకు వ్యతిరేకంగా మనేసర్‌లోని బిసందాస్ మందిర్‌లో బుధవారం సాయంత్రం మహాపంచాయత్ నిర్వహించాలని వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ సంస్థలు పిలుపునిచ్చాయి. మరోవైపు నోయిడాలోనూ భారీ ప్రదర్శన చేపట్టేందుకు హిందూ సంస్ధలు సిద్ధమయ్యాయి, నోయిడా స్టేడియం నుంచి ప్రారంభమై రజనిగంధ చౌక్ వద్ద ప్రదర్శన ముగుస్తుందని వీహెచ్‌పీ ప్రచార కమిటీ చీఫ్ రాహుల్ దూబే వెల్లడించారు. మరోవైపు ఢిల్లీ - ఫరీదాబాద్ రోడ్డుపై భజరంగ్ దళ్, వీహెచ్‌పీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హనుమాన్ చాలీసాను పఠిస్తూ భజరంగ్ దళ్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. వికాస్ మార్గ్‌ను దిగ్భందించేందుకు ఆందోళనకారులు ప్రయత్నించగా వారిని పోలీసులు చెదరగొట్టారు. దీంతో వికాస్ మార్గ్‌లో ప్రయాణించే వాహనాలను ఐటీఓ మీదుగా ట్రాఫిక్‌ను మళ్లించారు. ఘజియాబాద్ నుంచి ఢిల్లీ వచ్చే వారికి ఎన్‌హెచ్ - 24 మార్గంలోని వెళ్లాలని సూచిస్తున్నారు. హర్యానాలో చెలరేగిన మత ఘర్షణలకు కారణం భజరంగ్ దళ్ కార్యకర్త మోనూ మనేసర్ అని భావిస్తున్నారు.

# నిజం చెప్పిన మల్లారెడ్డి

స్టంటేనని దీని వెనుక చాలా పెద్ద కుట్ర ఉందంటూ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అయితే ఇదే విషయంపై అధికార పార్టీకి చెందిన మంత్రి మల్లారెడ్డి కూడా ఒప్పుకున్నారు. బుధవారం రోజున హైదరాబాద్ ఫిర్జాదిగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి మల్లారెడ్డి.. టీఎస్ ఆర్టీసీ కార్మికులకు డబుల్కమీటాలా ఊహించని విధంగా వాళ్లను ప్రభుత్వ ఉద్యోగులుగా సీఎం కేసీఆర్ ప్రకటించారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే విపక్షాలు ఆరోపిస్తున్నట్టు ఆర్టీసీ విలీనం అనేది ఎన్నికల స్టంటేనా అని ఓ జర్నలిస్టు అడగ్గా ఏమాత్రం తడుముకోకుండా "ఎన్నికల స్టంట్ అనుకో ఏదైనా అనుకో మాది రాజకీయ పార్టీ త్వరలోనే ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఎట్లైనా ఎన్నికల స్టంట్ ఉంటది." అంటూ మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. ఆ మాట అన్న వెంటనే తేరుకున్న మల్లారెడ్డి "ఎన్నికల కోసమే అయినా ఆర్టీసీ కార్మికులకు మంచే జరిగింది. ఆర్టీసీ విలీనం చేయాలంటే దమ్ము, ఫండ్స్ ఉండాలి. సీఎం కేసీఆర్ నిర్ణయంతో కార్మికులంతా హ్యాపీగా ఉన్నారు." అంటూ సవరించుకున్నారు.

# ఆ బాధ్యత నేను తీసుకుంటా

జమ్మలమడుగు తెలుగుదేశానికి కంచుకోటని దోచుకోవాలనే ఆరాటం తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన ఈ ముఖ్యమంత్రికి లేదన్నారు. జమ్మలమడుగులో ఒక్క ప్రాజెక్ట్ కట్టి, ఒక్క ఎకరాకైనా ఈ ముఖ్యమంత్రి నీళ్లిచ్చారా అని ప్రశ్నించారు. రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల కోసం తాను ఐదేళ్లలో సీమలో రూ.12వేలకోట్లు ఖర్చుపెడితే ఈయన సీఎం రూ.2వేలకోట్లు ఖర్చుపెట్టారని విమర్శించారు. తాను రాయలసీమలోనే పుట్టానని సీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదే అన్నారు. దోపిడీ రాజ్యాన్ని అంతంచేసి పేదల్ని ధనికుల్ని చేయాలన్నదే తన ఆలోచనగా చెప్పారు. తాను ముందు చూపుతో ఆలోచిస్తానని ఈ ముఖ్యమంత్రివి అన్నీ దొంగచూపులే అంటూ ఎద్దేవా చేశారు. స్థానికులకు ఇసుక దొరకదు జమ్మలమడుగు నుంచి ఇసుక బెంగుళూరు, చెన్నైకి తరలిపోతోందన్నారు. ఎలాంటి మద్యం అమ్ముతున్నారో చూస్తున్నామని మద్యం కొంటే బిల్లు ఇవ్వరన్నారు. నాసిరకం మందు అమ్మడం ద్వారా వచ్చే కలెక్షన్ అంతా తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో చేతిలోని ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించాలన్నారు. భావి తరాల గురించి, రాష్ట్రం గురించి ఆలోచించాలన్నారు. భూపేశ్ రెడ్డిని బలపరిచి జమ్మలమడుగులో తెలుగుదేశంపార్టీని గెలిపించాలన్నారు. ప్రజలు చేయాల్సింది చేస్తే తాను వారికి అండగా ఉంటానన్నారు. మహాశక్తి పథకంతో ఆడబిడ్డలకు అండగా ఉంటానని చెప్పారు. అలానే తమ్ముళ్లకు ఉద్యోగ, ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటానని రైతుల్ని ఆదుకుని అందరికీ న్యాయం చేస్తానన్నారు. మరోవైపు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గం పులివెందులలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ క్రమంలోపులివెందులలోని పూలంగళ్ల సెంటర్‌లో సభకు టీడీపీ ప్లాన్ చేసింది బాబు పర్యటన, సభ కోసం టీడీపీ నేతలు పోలీసుల అనుమతి కోరారు. అయితే పూలంగళ్ల సెంటర్‌లో చంద్రబాబు బహిరంగ సభకు పోలీసులు అభ్యంతరం తెలిపారని టీడీపీ నేతలు అంటున్నారు. సర్కిల్‌కు కొద్ది దూరంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గరకు సభను మార్చుకోవాలని పోలీసులు చెప్పారన్నారు. పోలీసుల ఒత్తిడితో సభను పూలంగళ్ల సర్కిల్ నుంచి వెంకటేశ్వర ఆలయం దగ్గరకు మార్చారు.

# ఏపీలో 2024 ఎన్నికల తొలి అంకానికి శ్రీకారం

కూడా 2024 ఎన్నికల ప్రక్రియ తొలి అంకానికి శ్రీకారం చుట్టింది. తాజాగా, ఏపీలో రిటర్నింగ్ అధికారుల (ఆర్వో) నియమాకం జరిగింది. ఎన్నికల సంఘం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు ఆర్వోలను నియమించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కార్యదర్శి అవినాశ్ కుమార్ ఆదేశాలతో ఆర్వోల నియామకం చేపట్టారు.

# సిద్దవటంలో ఎలుగుబంటి సంచారం

**కడప** కడపజిల్లా సిద్దవటం ఎగువపేటలో ఎలుగుబంటి సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సిద్ధవటం ప్రధాన రహదారి గ్రామ చావిడి దగ్గర ఏలుగుబంటి చెట్టుమీద ఉండడంతో గ్రామస్తులు చూడడానికి ఎగపడ్డారు. అటవీ ప్రాంతం నుండి గ్రామంలోకి రావడంతో స్థానిక ప్రజల సమాచారం ఇచ్చిన వెంటనే ఫారెస్ట్ అధికారులు, సిద్ధవటం పోలీసులు ఎలుగుబంటి ఉన్న స్థలానికి చేరుకున్నారు. ఫారెస్ట్ సిబ్బంది ఎలుగుబంటిని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు

# రైతు రుణమాఫీ పూర్తికి కేసీఆర్ ఆదేశాలు

సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం వరకూ పలు ప్రజానుకూల నిర్ణయాలను తీసుకుంటూ వస్తోన్నారాయన. ఈ క్రమంలో మరో తీపికబురు వినిపించారు గతంలో నిలిచిపోయిన రైతు రుణమాఫీ పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు కేసీఆర్. దీనికి ముహూర్తం కూడా పెట్టారు. గురువారం నుంచే ఈ ప్రక్రియను పునఃప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు ఆదేశాలు జారీ చేశారు. నెలన్నర రోజుల్లో రైతు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని సూచించారు కేసీఆర్. ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ రెండో వారంలోపు దీన్ని పూర్తి చేస్తామనీ అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని అడ్డంకులు ఎదరైనప్పటికీ దీన్ని చిత్తశుద్ధితో అమలు చేసి తీరుతామని చెప్పారు. రైతుల రుణాలను మాఫీ చేస్తామంటూ ఇచ్చిన హామీ నుంచి వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో జాప్యం ఏర్పడటానికి కేంద్ర ప్రభుత్వ విధానాలు కూడా ఓ కారణమని పేర్కొన్నారాయన. కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నోట్ల రద్దు ప్రభావం రుణమాఫీపై పడిందని చెప్పుకొచ్చారు. ఆ తరువాత కరోనా వైరస్ వ్యాప్తి చెందడం, లాక్‌డౌన్ వంటి పరిణామాల వల్ల ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయని కేసీఆర్ గుర్తు చేశారు. అయినప్పటికీ చిత్తశుద్ధితో దీన్ని పూర్తి చేస్తామని అన్నారు. దశలవారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రుణమాఫీ మొత్తాన్ని జమ చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే అందించిన రుణమాఫీ మొత్తం పోగా మరో 19,000 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ కింద జమ చేస్తామని వివరించారు. ఎఫ్ఆర్బీఎం నిధులను విడుదల చేయకుండా కేంద్రంల అనుసరించిన కక్షపూరిత చర్యలు ఆర్థిక ఇబ్బందులను తెచ్చిపెట్టాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఆయా కారణాల వల్ల ఏర్పడిన ఆర్థికలోటుతో ఇన్ని రోజులు రుణమాఫీని అమలు చేయడంలో కొంత ఆలస్యమైందని అన్నారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుకున్నందున మళ్లీ దీన్ని పునఃప్రారంభించాలని ఆదేశించారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగునీరు వంటి పథకాలను నిరాటంకంగా కొనసాగిస్తూనే వస్తోన్నామని గుర్తు చేశారు. వ్యవసాయాభివృద్ధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు వంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోన్నామని వివరించారు. రైతు సాధికారత సాధించే వరకు, వారిని ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించే ప్రసక్తేలేదని పునరుద్ఘాటించారు. రైతుల సంక్షేమాన్ని, వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించబోమనీ అన్నారు.

# రాష్ట్రంలో బిజేపీ సీక్రెట్ ఆపరేషన్

నేతలు తరచు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే రాష్ట్రంలో బీజేపీ బలపడినప్పటికీ పార్టీలో చేరికలు చెప్పుకున్నంతగా లేవని ఆ పార్టీ నేతలే చర్చించుకుంటున్నారుఅయితే ఈ లోటును భర్తీ చేసుకోవడంపై బీజేపీ నాయకత్వం గట్టిగానే దృష్టి సారించిదని తెలుస్తోంది. ఇప్పటికే మాగం రంగారెడ్డి, ఆకుల రాజేందర్ వంటి మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహా పలువురు నేతలు బీజేపీ కండువా కప్పుకున్నారు. మరికొందరు మాజీ ప్రజాప్రతినిధులు కూడ ఈ జాబితాలో ఉన్నారని బీజేపీ నాయకులు స్పష్టం చేస్తున్నప్పటికి చేరికల విషయంలోఈ సారి చాలా గోప్యత పాటిస్తోందని పలువురు చర్చించు కుంటున్నారు. తమ పార్టీలో చేర్చుకోవాలనుకునే నాయకులను అధికార బీఆర్ఎస్, విపక్ష కాంగ్రెస్ పార్టీలు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ అనుమానిస్తోంది. బీజేపీ బలపడకుండా ఉండేందుకు ఆ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని అందుకే చేరికల విషయంలో గోప్యత పాటించాలని కమలం నేతలు నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. తమ పార్టీలో చేరాలనుకునే నేతలను నేరుగా ఢిల్లీ విమానం ఎక్కించి చేరికల కార్యక్రమాన్ని అక్కడే పూర్తి చేయాలని భావిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. పార్టీలో చేరికలకు సంబంధించి జాతీయ నాయకత్వం కూడా ఎప్పటికప్పుడు రాష్ట్ర నేతలకు సూచనలు చేస్తోందని ఈ వ్యవహారాలన్నింటిని ఢిల్లీలోని నేతలు పర్యవేక్షిస్తున్నారని చర్చించుకుంటున్నారు. పార్టీలో చేరికలు పెరిగితే అనుకున్న ఫలితాలు సాధించేందుకు మార్గం సుమగం అవుతుందని కమళథళం భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మొత్తానికి చేరికల విషయంలో బీజేపీ సీక్రెట్ ఆపరేషన్ ఎంతవరకు ఫలితాలనిస్తుందో వేచిచూడాల్సిందే.

# మద్యం షాపుల లైసెన్సుల జారీకి నోటిఫికేషన్

వీరి లైసెన్స్‌లు ఈ ఏడాది డిసెంబరు ఒకటో తేదీ నుంచి చెల్లుబాటు అవుతాయని అబ్కారీ శాఖ స్పష్టం చేసింది. డిసెంబరు ఒకటో తేదీ నుంచి లైసెన్సులు తమకు నిర్దేశించిన ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటుకు అవకాశం ఉంటుందని వెల్లడించింది. నవంబర్, డిసెంబర్ నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో మద్యం లైసెన్సుల ప్రక్రియను ఈ నెలలోనే పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా, కొత్తగా పొందే లైసెన్సులు రెండు సంవత్సరాల పాటు అంటే 2025 నవంబరు వరకు చెల్లుబాటవుతాయి. జనాభా ఆధారం చేసుకుని మొత్తం 6 స్లాబుల్లో అబ్కారీ శాఖ లైసెన్సులు జారీ చేయనుంది. ఐదు వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ.50లక్షలు, ఐదు వేల నుంచి నుంచి 50 వేలు జనాభా కలిగిన ప్రాంతాలల్లో లైసెన్స్ ఫీజు రూ.55లక్షలు, 50వేల నుంచి లక్ష వరకు జనాభా కలిగిన ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ.60లక్షలు, లక్ష నుంచి 5 లక్షల వరకు జనాభా కలిగిన పట్టణాల్లో లైసెన్స్ ఫీజు రూ.65లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల వరకు జనాభా కలిగిన చోట్ల లైసెన్స్ ఫీజు రూ.85లక్షలు, 20 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాల్లో రూ. కోటి పది లక్షలు లైసెన్స్ ఫీజుగా ప్రభుత్వం నిర్ణయించింది.

# ఆ సీటూ మనదే, గెలుపు మనదే

పార్టీ కేంద్ర కార్యాలయంలో తెనాలి నియోజకవర్గ పార్టీ నాయకులతో పవన్ కళ్యాణ్ ఆత్మీయంగా సమావేశమయ్యారు. అక్కడ సీటూ, గెలుపూ జనసేన పార్టీదే అన్నారు పవన్ కళ్యాణ్. తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌ను గెలిపించడం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్లిష్టమైన సమయంలో శ్రీ మనోహర్ గారు అసెంబ్లీని నడిపించిన విధానం ఆయనలోని నాయకత్వ పటిమను, రాష్ట్రం పట్ల ఆయనకున్న నిబద్ధతను వెల్లడించాయన్నారు. అటువంటి మంచి నాయకుడినీ, ఎన్నుకున్న నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెనాలి ప్రజలు ఎప్పటికీ మరచిపోరన్నారు. మనోహర్ తన హయాంలో చేసిన సేవలను తెనాలి నియోజకవర్గం ప్రజలు విస్మరించలేదన్నారు. ఇప్పటికీ నియోజకవర్గం అభ్యున్నతి కోసం తపిస్తారని.. ప్రస్తుత పరిస్థితుల్లో తెనాలికి ఆయన అవసరం ఉందన్నారు. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం ఆలోచనలు చేస్తూ ఉంటుందన్నారు. ఇందుకు భిన్నంగా పాలక పక్షం ఆలోచిస్తుందని.. పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతో కాని పోదు అంటారన్నారు. ప్రజలు ఏమైపోయినా పర్లేదు తాను బాగుండాలి.. తానే బాగుపడిపోవాలి అనేది వైఎస్సార్‌సీపీ నాయకుడికి పుట్టుకతో వచ్చిన బుద్ధి అన్నారు. ప్రజలు మాత్రం ఎంతో సానుభూతితో తండ్రి లేని పిల్లాడని ఏడాది నుంచి నడుస్తున్నాడని జాలితో ఓట్లు వేశారని ఇప్పుడు దానికి ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపపడుతున్నారన్నారు.

తాను ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిసినా, ఇక్కడ మాట్లాడినా విభజన తర్వాత రెండు రాష్ట్రాలు ఎలా అభివృద్ధి వైపు వెళ్లాలని అంశాలు, కేంద్రం అందించాల్సిన సాయం మీద మాట్లాడుతానన్నారు. తాము చెప్పే ప్రతి మాట రాష్ట్ర అభివృద్ధిని ప్రధాన అంశంగా తీసుకొని చెబుతున్నదే అన్నారు. అర్థశాస్త్రంలో పన్నులను ఎలా విధించాలనే అంశంపై నిపుణులు చెబుతూ 'పూల మీద మకరందం తీసుకునే సీతాకోక చిలుకలా' ప్రభుత్వం పన్నుల విషయంలో వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదని చెత్తపైనా పన్ను వేసిన ప్రభుత్వం ఇది అంటూ ధ్వజమెత్తారు. ప్రజలపై ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వేస్తూ, ఆ డబ్బుతో సంక్షేమం అంటే ఎలా.? అది ఎలా ప్రజలకు మేలు చేస్తుంది.? అని ప్రశ్నించారు. పార్టీలో నిజాయతీనే బలంగా చేసుకున్న నాయకులే కనిపిస్తారన్నారు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్. అరమరికలు లేకుండా అందరినీ కలుపుకొని వెళ్లేలా పనిచేయాలని అందరినీ సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కొత్త ఓట్ల చేర్పులు, మార్పులు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ ఆయా నియోజకవర్గాల్లో ఓట్లను తనిఖీ చేయాలని సూచించారు. తెనాలి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని అందరూ గుర్తు చేసుకుంటారని వచ్చే జనసేన ప్రభుత్వంలో తెనాలి నుంచి గెలిస్తే నియోజకవర్గంలో అద్భుతమైన పనులు ఎలా చేస్తామో ప్రజలకు తెలియచేద్దామన్నారు.

# రోడ్డుప్రమాదంలో యువతి మృతి

**ఖమ్మం** శ్రీశ్రీ సర్కిల్ లో స్కూటీ ని, టేకులపల్లి బ్రిడ్జ్ దగ్గర కారును, బైకును లారీ ఢీ కొట్టింది. వైరా లో హెచ్.పి గ్యాస్ లో పనిచేస్తున్న శ్రీకన్య (30) నునావత్ రాణి (28) ఆఫీస్ కి తమ స్కూటీ మీద వెళుతుండగా శ్రీశ్రీ సర్కిల్ దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ అతి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో శ్రీ కన్య అక్కడికక్కడే మృతి చెందింది.

వీరిని ఢీ కొట్టిన లారీ అదే వేగంతో వెళ్లి టేకులపల్లి బ్రిడ్జి దగ్గర ఒక కారును ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన రాణిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన శ్రీ కన్య ది మరిపెడ బంగ్లా కాగా తీవ్ర గాయాలైన రాణి ది గుర్రాలపాడు తండా. మృతి చెందిన శ్రీ కన్యను అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు బృందం ప్రభుత్వాసుపత్రి మార్చురీ కి తరలించారు. డ్రైవర్ లారీని వదిలేసి పారిపోయాడు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. .

# మరోసారి కేసీఆరే సీఎం

నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జీవో నెం. 118 కింద రెగ్యులరైజ్ చేసిన పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు రాజకీయాలు చేస్తే సరిపోతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మిగతా నాలుగున్నర సంవత్సరాల పాటు అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు ఏం చేయాలనే దానిపైనే దృష్టి పెట్టాలని చెప్పుకొచ్చారు.

### ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో

సంక్షేమ కార్యక్రమాలు, వ్యక్తిగతంగా లాభం జరిగే పథకాలు మాత్రమే కాదని, హైదరాబాద్ విస్తరణను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. రానున్న 50 నుంచి 100 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు, మెట్రో నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 70 కిలోమీటర్ల మెట్రో మార్గం, పనులు జరుగుతున్న ఎయిర్ పోర్టు మెట్రో మార్గం 31 కిలోమీటర్లతో పాటు మరో 314 కిలోమీటర్ల మెట్రో మార్గానికి సీఎం కేసీఆర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నాగోలు నుంచి ఎల్బీనగర్ మార్గాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ మీదుగా ఓఆర్ఆర్ దాకా మెట్రోను తీసుకెళ్తామన్నారు. ఓఆర్ఆర్ చుట్టూ 159 కిలోమీటర్ల పొడవున మెట్రో రైలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### కేసీఆర్ చెబితే ముందు నమ్మలేదు

కేసీఆర్ తన విజన్ తో, ముందు చూపుతో, అభివృద్ధి కాంక్షతో చేపట్టే ఏ పనులైనా ముందు నమ్మశక్యంగా ఉండవన్నారు. ఆ తర్వాత అసాధ్యాలను కూడా సుసాధ్యం చేస్తారని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ సాధిస్తానని ఆనాడు కేసీఆర్ చెబితే ఎవరూ నమ్మలేదని, కానీ తెలంగాణను సాధించి, అభివృద్ధి పథంలో పరుగుపెట్టిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ఐదేళ్ల పూర్తి చేస్తామంటే ఎవరూ నమ్మలేదని, కానీ చేసి చూపించారని చెప్పుకొచ్చారు. మన దేశంలో ఏదైనా ప్రాజెక్టు మొదలు పెడితే ఐదారుగురు ముఖ్యమంత్రులు మారతారని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టును ఒక్క కేసీఆరే పట్టుబట్టి పూర్తి చేసినట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తున్న రాష్ట్రం, ఆ కార్యక్రమాన్ని చేసి చూపిన నాయకుడు ఒక్క కేసీఆరే అని అన్నారు.

### ఆగస్టు 15 నుంచి లక్ష ఇళ్ల పంపిణీ

హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు పూర్తి అయ్యాయని వాటిని ఆగస్టు 15 నుంచి అక్టోబరులోగా పంపిణఈ చేయబోతున్నామని ప్రకటించారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా వాటిని నియోజకవర్గానికి 4 వేల చొప్పున పంపిణీ చేయబోతున్నట్లు చెప్పుకొచ్చారు. గృహలక్ష్మీ పథకం కింద నియోజకవర్గానికి 3 వేల కుటుంబాలకు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఒక్క ఎల్బీ నగర్ నియోజకవర్గంలోనే డబుల్ బెడ్రూమ్ ఇళ్లు 4 వేలు, గృహలక్షమీ పథకం కింద 3 వేల వస్తాయన్నారు.

# గుండె తరుక్కుపోతోంది, ప్రభుత్వం స్పందించాలి

తరుక్కుపోతోందని గవర్నర్ తమిళిసై ఆవేదన వ్యక్తం చేశారు. మొదట పలు ముంపు ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించిన గవర్నర్ అనంతరం ఓరుగల్లు వాసుల ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంలో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తమిళిసై మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందుగా హనుమకొండలోని జవహర్నగర్, నయీమ్నగర్ ముంపుప్రాంత ప్రజలను పరామర్శించి వారికి హెల్త్ అండ్ హైజీన్ కిట్లను అందజేశారు.


భద్రకాళి అమ్మవారి దర్శనం అనంతరం హంటర్ రోడ్డులోని ఎన్టీఆర్నగర్‌తోపాటు ఎన్ఎన్నగర్ ముంపు ప్రాంతాలను గవర్నర్ తమిళిసై సందర్శించారు. వరదలతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. మన అక్కలు, అన్నదమ్ములు ఇలా వరదల కారణంగా ఇబ్బందిపడటం చాలా బాధాకరంగా ఉంది. వరంగల్ వరద బాధితులను చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని గవర్నర్ తమిళిసై అన్నారు. 'రెండు రోజుల క్రితం వరదలు చాలా భీభత్సంగా ఉన్న సమయంలో నేను వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో సమావేశమయ్యాను. నేను వారికి విజ్ఞప్తి చేశాను. వారు తక్షణమే చర్యలు చేపట్టారు. వారి చేసిన నిరంతరమైన సేవకు ధన్యవాదాలు చెప్పాలి. ఎన్జీవోలు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా చాలా సహాయం చేశారు' తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. వరంగల్ జిల్లాలో ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో జనజీవనం అస్తవ్యస్థంగా మారిందని.. ప్రభావిత ప్రాంతాలన్నింటిపైనా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని గవర్నర్ తమిళిసై సౌందరాజన్ కోరారు. వర్షాన్ని, వరదలను నియంత్రించలేమని.. ఇలాంటి పరిస్థితికి గల కారణాలపై దృష్టి సారించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ పరిస్థితి తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గవర్నర్ స్పష్టం చేశారు. వరదల తర్వాత తలెత్తే సమస్యల పట్ల అధికార యంత్రాంగంగ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల కురిసన భారీ వర్షాలు, వరదలు మిగిల్చిన విషాదంతో ఇప్పుడిప్పుడే ఇళ్ల బాట పడుతున్న వారికి వారి ఇళ్లను చూసి కన్నీటిపర్యంతమయ్యారు. వరదల్లో కావాల్సిన వాళ్లను, పాడిపశువులను కోల్పోయిన బాధిత ప్రజలు.. ఇంట్లో ఏమీ మిగలకపోవడంతో తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పంటలు పూర్తిగా పోయాయని, ఇళ్లలో తినడానికి తిండి కూడా మిగల్లేదని వాపోయారు. చాలా ఇళ్లు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని, తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతున్నారు.

# బురదలో కూరుకుపోయిన అంబులెన్స్

### - బాలింతకు తీవ్ర ఇబ్బందులు

**మెదక్** మెదక్ జిల్లాలో వర్షాలతో రోడ్లు అద్వాన్నంగా మారాయి. తండాలకు రోడ్లు సరిగా లేక వైద్యం కోసం గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. శివ్వంపేట మండలం రూప్ సింగ్ తండాలో వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారడంతో అంబులెన్స్ వాహనం బురదలో కూరుకుపోయింది. అంబులెన్స్ లోనే వున్న బాలింత చంటిబిడ్డతో పాటు తీవ్ర ఇబ్బందులు పడింది. మెదక్ ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ అయిన బాలింతను అంబులెన్స్ వాహనంలో ఇంటికి తీసుకెళ్తుండగా ఘటన జరిగింది. వర్షానికి తండా సమీపంలో రోడ్డు బురదమయంగా మారడంతో అంబులెన్స్ ఇరుక్కుపోయింది. బయటకు తీసే క్రమంలో అంబులెన్స్ మరింత కూరుకుపోయింది. దాంతో స్థానికులు పక్కనే వ్యవసాయ పొలంలో ఉన్న ట్రాక్టర్ను తెప్పించి, తాళ్ల సహాయంతో అంబులెన్స్ ని బయటకు తీసారు.

# ప్రైవేటు స్కూల్ బస్సులను అడ్డుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులు



**నల్గొండ** నల్లగొండ జిల్లా పరిధిలోని చిట్యాల మండలం, ఎలికట్ట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలకు రోడ్డు ఎక్కారు. ప్రభుత్వ బడులను కాపాడు కోవాలని నినదించారు. గ్రామంలోని విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకు పంపొద్దని .. పిల్లలు తక్కువ ఉన్నారంటూ గవర్నమెంట్ స్కూల్ ను మూసేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలో ప్రైవేట్ స్కూల్ పిల్లలను తీసుకెళ్లే ఆటోలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అడ్డుకున్నారు.




## ప్రతిష్టాత్మకంగా భగవంత్
# కేసరి షూటింగ్

**- బాలకృష్ణ, కాజల్, శ్రీలీలలపై పాట చిత్రీకరణ**

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'భగవంత్ కేసరి' ప్రతిష్టాత్మకంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. బాలకృష్ణను డిఫరెంట్‌గా చూపబోతున్నారు. సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది విడుదలైయ్యే భారీ అంచనాల సినిమాలలో ఒకటి. ప్రస్తుతం 'భగవంత్ కేసరి' షూటింగ్ హైదరాబాద్ ఆర్ఎఫ్‌సిలో వేసిన భారీ సెట్‌లో జరుగుతోంది. బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల ప్రధాన తారాగణంపై ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రధాన తారాగణం అంతా కనిపించ బోయే ఈ పాటను బిగ్ స్క్రీన్స్‌పై చూడటం కన్నుల పండువగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. 'భగవంత్ కేసరి' యునిక్ కాన్సెప్ట్‌తో హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుంది. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో అనిల్ రావిపూడి ప్రజంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ రాబట్టుకున్న విషయం తెలిసిందే.

బాలకృష్ణ పవర్ ఫుల్ ప్రజన్స్, తెలంగాణ యాసలో డైలాగ్‌లని చెప్పడం ఎంతగానో అలరించింది. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈ సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆయన విలన్‌గా కనిపించనున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 19న 'భగవంత్ కేసరి'ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## భగత్‌సింగ్‌ను పట్టాలకెక్కించే
# పనిలో పవన్

**- షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్న డైరెక్టర్ హరీష్ శంకర్**



అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఉస్తాద భగత్ సింగ్‌ను పట్టాలకు ఎక్కించే పనిలో పవన్ కల్యాణ్ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే సముద్రఖని దర్శకత్వంలో బ్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చి.. బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేస్తున్నాడు. బ్రో నిర్మాతలకు కాసుల పంట పండిస్తూ.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. బ్రో సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న పవర్ స్టార్ అభిమానుల కోసం అదిరిపోయే అప్‌డేట్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రాల్లో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ పవన్ కల్యాణ్ మ్యానరిజాన్ని ఎలివేట్ చేసేలా సాగుతూ విజువల్ ట్రీట్ అందిస్తోంది. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ అప్‌డేట్ వచ్చింది. లేటెస్ట్ సమాచారం ప్రకారం మిడ్ ఆగస్టులో ఈ మూవీ నెక్స్ట్ షెడ్యూల్ షురూ కానుంది. పవన్ కల్యాణ్ నుంచి రాబోతున్న పర్‌ఫెక్ట్ కమర్షియల్ సినిమా లోడింగ్.. అంటూ తాజా అప్‌డేట్ ఇప్పుడు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది.భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రంలో కీ షెడ్యూల్ కోసం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి నేతృత్వంలో స్పెషల్ సెట్ వేయించారని తెలిసిందే. మరోవైపు ఓజీ షూటింగ్‌తో కూడా బిజీగాకానున్నాడు పవన్ కల్యాణ్.

## వచ్చే వారమే
# జైలర్ విడుదల

**- రజనీ సినిమాపై భారీ అంచనాలు**



మరో వారం రోజుల్లో జైలర్ సినిమాతో థియేటర్‌లు దద్దరిల్లిపోతుంటాయి. ఏ థియేటర్‌లో చూసిన సూపర్ స్టార్ స్లోగానే మొగుతుంది. మొన్నటి వరకు పెద్దగా అంచనాల్లేని ఈ సినిమాపై కావాలయ్యా పాట సహా ఆడియో లాంచ్‌లో రజనీ స్పీచ్ జైలర్ మూవీపై మాములు హైప్ తీసుకురాలేదు. పదేళ్లకు పైగా సరైన హిట్టులేని రజనీకు జైలర్ మంచి కంబ్యాక్ అవుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. నెల్సన్‌కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్టు 10న పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్‌లతో సినిమాపై మంచి హైప్ తీసుకొస్తున్నారు. తాజాగా చిత్రయూనిట్ ఈ సినిమాపై క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించింది. జైలర్ సినిమా ట్రైలర్‌ను సాయంత్రం 6గంటలకు రిలీజ్ చేస్తున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. దాంతో రజనీ ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. రికార్డ్స్ అండర్ సూపర్ స్టార్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, రమ్యకృష్ణ, సునీల్, ప్రియాంక అరుళ్‌మోహన్ వంటి స్టార్ కాస్ట్ ఈ సినిమాలో నటిస్తుంది.


# ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ ఆత్మహత్య



ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ ఆత్మహత్య చేసుకోవడం ఇండస్ట్రీలో విషాదాన్ని నింపింది. లగాన్, జోదా అక్బర్ లాంటి అద్భుతమైన పీరియాడిక్ మరియు ఛారిత్రాత్మక సినిమాలకు అద్భుతమైన ఆర్ట్ వర్క్ ను అందించి పేరు సంపాదించాడు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ నితిన్ దేశాయ్ గురించి బాలీవుడ్ వర్గాల్లో ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రిలో సుపరిచితుడు గా పేరు దక్కించుకున్న నితిన్ దేశాయ్ మృతి చెందారు. తన ఆర్ట్ స్టూడియోలోనే నితిన్ దేశాయ్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల సమాచారం.

స్టూడియోకు పోలీసులు చేరుకుని పంచనామా చేసినట్లుగా కూడా బాలీవుడ్ మీడియా వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన మృతికి గల కారణాలు ఏంటి అనేది తెలియరాలేదు. నితిన్ దేశాయ్ మృతి తో బాలీవుడ్ వర్గాల వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా పలువురు సినీ ప్రముఖులు వారి ఆత్మకు శాంతి చేకూరాలి అని ప్రార్థించారు. ఆయన అందించిన ఆర్ట్ వర్క్ ను ఎప్పటికి మర్చిపోలేమని.. ఆయనతో అనుబంధాన్ని ఎప్పటికీ మర్చి పోలేమని పలువురు కామెంట్స్ చేశారు.

## తరుణ్‌కు పెళ్లి చేసేసిన నెటిజన్లు అమ్మాయి మన నీహారికే అంటూ ప్రచారం



యువ నటుడు తరుణ్ మళ్ళీ వార్తల్లోకి వచ్చాడు. అయితే కొత్త సినిమా చేస్తున్నాడనే దాని గురించి కాకుండా సామాజిక మాధ్యమాల్లో అతని పెళ్లి సంగతి గురించిజోరుగా చర్చ సాగింది. ఇంతకీ విషయం ఏంటంటే తరుణ్ పెళ్లి చేసుకోబోతున్నాడు అనే వార్త బాగా వైరల్ అయింది. పెళ్లికూతురు మెగా బ్రదర్ నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల అని వార్త చక్కర్లు కొట్టింది. ఇటీవలే నీహారికి విడాకులు పుచ్చుకున్నారు. ఇంకేముంది ఇద్దరికీ నెటిజన్లు ముడేశాసారు. ఇంతకీ ఈ వార్త ఎవరు మొదలెట్టారు, ఎక్కడ మొదలెట్టారో కానీ బాగా వైరల్ అయిపొయింది. పెళ్లివార్త వైరల్ కావడంతో చేసేదేముంది పాపం తరుణ క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది. బాల నటుడిగా సినీరంగ ప్రవేశం చేసిన తరుణ్ లవర్ బాయ్ ఇమేజ్ తో తెలుగులో చాలా సినిమాలు చేసాడు. విజయాలు సాధించాడు. ఇప్పుడు తరుణ్ సినిమాలు ఏమీ చెయ్యడం లేదు, ఎందుకంటే తనకి నచ్చిన కథ దొరకటం లేదు అని అంటున్నాడు.

సినిమాలు ఏమీ చేయకున్నా, తరుణ్ ఇంతవరకు పెళ్లి చేసుకుండా బ్యాచిలర్ గా ఉంటున్నాడు కాబట్టి, ఎప్పటికప్పుడు ఆయన వివాహం త్వరలో ఎవరితోటె జరగబోతుందని వార్తలు తెరమీదకు వస్తూనే ఉంటాయి. ఇప్పుడు కూడా అదే వరుసలో తరుణ్ వివాహం ఫిక్సయింది అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రచారం గురించి ఆయన మాట్లాడుతూ, ఈ ప్రచారం నిజం కాదు అని తేల్చి చెప్పారు. నిజంగా తాను ఏదైనా శుభవార్త చెప్పాలనుకుంటే నిరభ్యంతరంగా సోషల్ మీడియా వేదికగా లేదా మీడియా ముఖంగా చెబుతానని, తన పెళ్లి విషయంలో ఈ పుకార్లు ఎందుకు పుట్టుకొస్తు న్నాయో తెలియడం లేదని తరుణ్ అన్నారు. ఇలాంటి పుకార్లు తగవని కూడా అన్నారు.

## సినీ హీరో మానస్ పుట్టిన రోజు సందర్భంగా
# ఆలయాల్లో పూజలు



ప్రముఖ సినీ హీరో మానస్ నాగులపల్లి పుట్టిన రోజు సందర్భంగా పినాకిని మీడియా వంశీకృష్ణ శాస్త్రి ,విక్రమ్‌కర్మాన్ ఘాట్ దేవాలయం తో పాటు ప్రముఖ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అజయ్ చారి తదితరులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన నటి జయసుధ

**- ఉప్పల్ లేదా మల్కాజిగిరి నియోజకవర్గం నుండి పోటీ - ఏడాదిగా చర్చలు ఢిల్లీలో కాషాయ కండువా**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సినిమాల్లో సహజ నటిగా పేరు పొందిన ప్రముఖ సినీనటి, సికింద్రాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీకి కండువా కప్పుకున్నారు. బుధవారం (ఆగస్టు 2) ఢిల్లీ వెళ్లిన ఆమె తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్‌చుగ్ సమక్షంలో బీజేపీలో చేరారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు కూడా జయసుధ వెంట ఉన్నారు. అనంతరం జయసుధ మాట్లాడారు. ప్రధాన మంత్రి మోదీ చేసిన అభివృద్ధిని చూసి బీజేపీలో చేరుతున్నానని జయసుధ అన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలతో ఏడాదిగా సంప్రదింపులు జరుపుతున్నానని, మొత్తానికి బుధవారం బీజేపీలో చేరినట్లుగా వెల్లడించారు. తన వర్గం అయిన క్రైస్తవుల ప్రతినిధిగా తాను గళం వినిపిస్తానని జయసుధ వెల్లడించారు.

### బలమైన నియోజకవర్గం నుండి పోటీ..

జయసుధ ఉప్పల్ లేదా మల్కాజిగిరి, సికింద్రాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఇటీవల ఆమెతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించారు. అందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయి చర్చించారు. ఈ క్రమంలో బీజేపీలో చేరారు. సికింద్రాబాద్ చుట్టుపక్కల అత్యధికంగా క్రైస్తవులు ఉంటారు. ఆ మతం అభిమానాన్ని పొందారన్న అభిప్రాయం ఉంది. అందుకే సికింద్రాబాద్, ఉప్పల్ ప్రాంతాల్లో ఆమెకు మంచి ఆదరణ ఉందని భావిస్తున్నారు. గతంలో ముషీరాబాద్ నుంచి బీజేపీ తరపున సీనియర్ నేత కె. లక్ష్మణ్ పోటీ చేసేవారు. ఆయన ఇప్పుడు యూపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. బీజేపీ బీసీ మోర్చాకు జాతీయ అధ్యక్షులుగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం సాధ్యం కాదు. ఆయన లేకపోతే ఆయనకు బదులుగా బలమైన అభ్యర్థి అయితేనే బాగుటుందని బీజేపీ వర్గాలు అంచనాకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

### వైఎస్ఆర్ సీపీలో దక్కని పదవులు..

జయసుధ నాలుగేళ్ల క్రితం వైఎస్ఆర్ సీపీలో చేరినప్పటికీ అటు ప్రభుత్వం ఆమె సేవలను ఉపయోగించుకోలేదు. కనీసం పార్టీ నుంచి తనను ఎవరూ సంప్రదించలేదని ఆ పార్టీలో లేనట్లేనని గతంలో ఓ సందర్భంలో అన్నారు. సినీ పరిశ్రమ నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరిన చాలా మందికి పదవులు వచ్చాయి. థర్టీ ఇయర్ పృథ్వీకి పదవి ఇచ్చినా కానీ మధ్యలో బయటకు పంపేయడంతో ఆయన సైడ్ అయ్యారు. తర్వాత పోసాని కృష్ణమురళి, అలీ, జోగి నాయుడుకు కూడా పదవులు వచ్చాయి. సీనియర్ నటుడు మోహన్ బాబు, జయసుధలను మాత్రం సీఎం జగన్ పట్టించుకోలేదు. దీంతో ఇద్దరూ వైసీపీకి దూరం అయ్యారు. గతంలో జయసుధ తెలంగాణలో ఎమ్మెల్యేగా కూడా పని చేశారు. 2009లో ఆమె కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అనంతరం

# సెంటిమెంట్ రాజకీయాలు గట్టెక్కించేనా.?




**- మళ్ళీ తెలంగాణ సెంటిమెంట్ గళమెత్తిన గులాబీ పార్టీ**
**- 2014, 2018 తెలంగాణ సెంటిమెంటే ప్రధానంగా అధికారం**
**- చంద్రబాబు కిరణ్ కుమార్ రెడ్డిల పేర్లను పదేపదే ఉచ్చరిస్తున్న పార్టీ అగ్రనాయకులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలించి దాదాపు పదేళ్లు అవుతోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. మరికొన్ని నెలల్లో జరిగే ఎన్నికల్లో మూడసారి గెలిచి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో గత పది సంవత్సరాల పాటు అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ గడచిన దశాబ్దంలో దాని పనితీరు ఆధారంగా ఓట్లను కోరుతోందని భావించగా బీఆర్ఎస్ మాత్రం తెలంగాణ సెంటిమెంట్‌ను ప్రయోగించి ఓట్లు అడుగుతున్నట్లు కనిపిస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌కు గట్టి సవాల్ ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం తనదైన శైలిలో మళ్లీ గెలుపు జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్, కిషన్ రెడ్డి నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఆంధ్రా నాయకులైన ఏపీ మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తు తెలంగాణ సెంటిమెంట్ ను ప్రేరేపిస్తోంది. తెలంగాణ మంత్రులు హరీష్ రావు, కేటి రామారావు వంటి బీఆర్ఎస్ అగ్రనేతలు ప్రసంగించిన అన్ని సమావేశాలలో చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డిల పేర్లను తప్పకుండా ప్రస్తావిస్తున్నారు. మరి వచ్చే ఎన్నికల్లో బీఅర్ఎస్ పార్టీనిముచ్చటగా మూడసారి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. మరికొన్ని నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే పది సంవత్సరాల పాటు అధికార పార్టీగా, బీఆర్ఎస్ గత దశాబ్దంలో దాని పనితీరు ఆధారంగా ఓట్లను కోరుతుందని భావిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం తెలంగాణ సెంటిమెంట్‌ను ప్రయోగించి ఓట్లు అడుగుతున్నట్లు కనిపిస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌కు గట్టి సవాల్ ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.
అయితే బీఆర్ఎస్ తన తనదైన శైలిలో మళ్లీ గెలుపు జెండా ఎగరవేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్, కిషన్ రెడ్డి నేతృత్వంలోని బీజేపీని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఆంధ్రా నాయకులైన ఏపీ మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ తెలంగాణ సెంటిమెంట్ ను ప్రేరేపిస్తోంది. తెలంగాణ మంత్రులు హరీష్ రావు, కేటి రామారావు వంటి బీఆర్ఎస్ అగ్రనేతలు ప్రసంగించిన అన్ని సమావేశాలలో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టడానికి చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డిల పేర్లను తప్పకుండా ప్రసాదిస్తున్నాడని ఈసారి తెలంగాణ సెంటిమెంట్ గట్టెక్కించేనా.?

# కైసర్ నగర్‌పై ఎమ్మెల్యే చిన్నచూపు

**- డ్రైనేజీలు, రోడ్లు సరిగా లేక ప్రజల తంటాలు**
**- ఎమ్మెల్యే, కార్పొరేటర్లు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆవేదన**





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం కోసం మౌలిక వసతుల కల్పన, అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిత్యం జరుగుతున్నా 125 గాజుల రామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. సుమారు మూడు దశాబ్దాల క్రితం నాటి కైసర్ నగర్ ప్రస్తుతం సుమారు 5 వేల పైచిలుకు జనాభా కలిగిన ఈ ప్రాంతంలో ఇంత వరకు సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం. ఇంకుడు గుంతలతో ప్రయోజనం లేక డ్రైనేజీ నీరు ఇళ్ల ముందు నుండే వృధాగా వెళుండటంతో దుర్వాసనలతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొద్దిపాటి వర్షాలకే అక్కడక్కడ రోడ్లు పూర్తిగా జలమయమై వాహనదారులకు, పాదాచారులకు నరకంగా మారుతుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తూ నియోజకవర్గంలోని ఆయా మున్సిపాలిటీల పరిధిల్లోని డివిజన్లలో, జీహెచ్ఎంసీ డివిజన్లలో నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, కానీ కైసర్ నగర్‌లో మాత్రం ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి అవకాశం ఉన్న ఈ తరుణంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కైసర్‌నగర్‌పై ఎందుకు చిన్నచూపు చూస్తున్నారో అర్థం కావడం లేదని, కైసర్ నగర్‌కు కూతవేటు దూరంలో ఉన్న దేవేందర్ నగర్ మాత్రం ఇటీవల వేగంగా అభివృద్ధి చెందిందని పేర్కొంటున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, పార్కుల అభివృద్ధి అంటూ నిత్యం నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, కైసర్ నగర్ పై మాత్రం ఎమ్మెల్యే దృష్టి సారించకపోవడానికి కారణమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు గడిచినా ఈ ప్రాంతం అభివృద్ధికి అందనంత దూరంలోనే నిలిచిందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పందించి ప్రత్యేక చొరవతో కైసర్ నగర్‌లో ప్రజల కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులకు వెంటనే నిధులు మంజూరు చేయించి ఇక్కడ కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం

# నేను కొదమసింహాన్ని

**- వై నాట్ పులివెందుల అన్న చంద్రబాబు**



పులివెందుల (ప్రశ్న న్యూస్) డబ్బులు కొట్టేయడానికి సీఎం జగన్ గండికోటకు సొరంగం తవ్వుతారని చెప్పారని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. పట్టిసీమను ఎగతాళి చేసిన వ్యక్తి జగన్ అని గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా బుధవారం (ఆగస్టు 2) చంద్రబాబు గండికోట రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం పులివెందులలో చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. పట్టణంలోని పులివెందుల పూలఅంగళ్ల కూడలిలో చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పూలఅంగళ్ల ప్రాంతం జనంతో నిండిపోయింది. పులివెందుల ప్రజల్లో తిరుగుబాటు బాగా కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. "ఈ ముఖ్యమంత్రి కోసం మీరు విశాఖపట్నం వెళ్లాలా? అమరావతి అయితే నాలుగు గంటల్లో వెళ్లి వచ్చేయొచ్చు. పోలవారాన్ని కూడా నాశనం చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి. 72 శాతం పూర్తిచేశా. నాకు తెలుసు ఆ బాధ. ఈ ముఖ్యమంత్రి వచ్చి రివర్స్ టెండరింగ్ అని చెప్పి అన్ని మార్చేశాడు. మూడేళ్లలో వర్షాలు తీవ్రంగా వచ్చి డయాఫ్రంవాల్, కాపర్ డ్యాం కూడా కొట్టుకుపోయాయి. కేంద్రం ఇచ్చిన నిధుల్ని ఈ దుర్మార్గుడు గోదాట్లో కలిపేశాడు. నేను వదిలిపెట్టను, నేను పట్టుకుంటే ఉడుం పట్టే. మళ్లీ పోలవరం కడతా. ఆ నీళ్లు బనకచర్లలో పోసి సస్యశ్యామలం చేస్తా. ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు గట్టిగా మాట్లాడుతున్నాడు. నీటి పారుదల ప్రాజెక్టులపై నేను వేసిన ప్రశ్నలపై మాట్లాడకుండా.. పవన్ కల్యాణ్ బ్రో సినిమాపై ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడుతున్నాడు. నువ్వు మంత్రివా? లేదంటే బ్రో సినిమాలో యాక్ట్ చేసే బ్రోకర్ వా అని అడుగుతున్నా? హుందాతనం లేదు. పద్ధతి లేదు. మీరు ఒక సైకోని ఇచ్చారు. ఆయన సైకోల్ని తయారు చేస్తున్నాడు" అని చంద్రబాబు అన్నారు.

### వాలంటీర్లపైనా విమర్శలు

"వాలంటీర్లను ప్రజల నెత్తిన పెట్టాడు. వాళ్లతో తప్పుడు పనులు చేపిస్తున్నాడు. భార్యాభర్త సక్రమంగా కాపురం చేస్తున్నారా అనేది వాలంటీర్లతో పరిశీలిస్తున్నాడు. వాళ్ల ఆస్తులు, పెళ్లిళ్లు, విడాకుల సమాచారం సేకరిస్తున్నారు. టీడీపీ వారి ఓట్లు తీసేస్తున్నారు. వాలంటీర్లు నిజంగా ఉపయోగపడితే నేను తీయను. ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తే నేను ఉపేక్షించను. మీ ఓటు ఉంటేనే మీరు మళ్లీ గెలిపించుకోవచ్చు.

### వై నాట్ పులివెందుల

మొన్న జగన్ కుప్పానికి వెళ్లి గెలిపించమని అడుగుతున్నాడు. ఇప్పుడు నేను పులివెందులలో అడుగుతున్నా వై నాట్ పులివెందుల? ఇక్కడ బీటెక్ రవిని మీకు అప్పజెబుతున్నా. బుల్లెట్ లాంటి మనిషి. మీకు అప్పజెబుతున్నా. గెలిపిస్తామని గట్టిగా చెప్పండి. ఈసారి గెలిపిస్తారా? పులివెందుల నుంచి 1984లో డీఎన్ రెడ్డిని ఎంపీగా గెలిపించారు. మిగిలిన సమయాల్లో మీరు గెలిపించలేదు. పులివెందుల నాయకులకు చెప్తున్నా ఎవరైనా కర్ర తీసుకొని వస్తే మీరు కూడా కర్ర తీసుకొని వెళ్లండి. బెదిరిస్తే గుండెల్లో నిద్ర పోవాలి. నన్న రెచ్చగొడితే నేను ఎప్పుడు కొదమ సింహమే. ఎవరు అండర్ ఎస్టిమేట్ చేసినా కొదమ సింహంగా ముందుకు పోయి అణచివేస్తాను

### బనకచర్లకు నీళ్లిస్తా

బనకచర్ల ద్వారా రాయలసీమకు నీళ్లివ్వాలనేది నా జీవిత ఆశయం.. తప్పకుండా చేస్తా. నల్లమలలో 32 కిలో మీటర్ల టన్నెల్ ద్వారా బనకచర్లకు నీళ్లు తీసుకొస్తాం. బనక చర్ల నుంచి రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు వస్తాయి. రాయలసీమను రత్నాల సీమ అవుతుంది. ఈ ప్రాంతాన్ని హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం" అని చంద్రబాబు మాట్లాడారు.

# కలత చెందిన లోక్ సభ స్పీకర్..

**- ఇక సభకు హాజరుకానన్న ఓంబిర్లా!**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అంతరాయం కలిగించడంపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అధికార, ప్రతిపక్షాలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు సభ గౌరవానికి అనుగుణంగా ప్రవర్తించే వరకు తాను సమావేశాలకు హాజరు కాబోనని చెప్పినట్లుగా ఆయన సన్నిహిత వర్గాలు బుధవారం వెల్లడించాయి. బుధవారం లోక్ సభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పుడు ఓం బిర్లా స్పీకర్ స్థానంలో లేరు. బీజేపీ ఎంపీ కిరీట్ సోలంకి స్పీకర్ స్థానంలో కనిపించారు. మణిపూర్ ఘటనపై లోక్ సభలో విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నాయి. ప్రధాని మోదీ ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సభ పలుమార్లు వాయిదా పడుతోంది. ఈరోజు కూడా సభ ప్రారంభం కాగానే వాయిదా పడింది. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల తర్వాత సమావేశమైనప్పటికీ, మళ్లీ రేపటికి వాయిదా పడింది. సభను సజావుగా సాగనీయాలని స్పీకర్ స్థానంలో కూర్చున్న సోలంకి పలుమార్లు కోరినప్పటికీ విపక్షాలు వినలేదు. దీంతో సభ వాయిదా పడింది. సమాచారం మేరకు మంగళవారం లోక్ సభలో బిల్లుల ఆమోదం సందర్భంగా విపక్షాలు, ట్రెజరీ బెంచ్‌ల ప్రవర్తనతో బిర్లా కలత చెందినట్లుగా తెలుస్తోంది. సభా గౌరవాన్ని స్పీకర్ అత్యంత గౌరవంగా చూస్తారని, సభా కార్యకలాపాల సమయంలో సభ్యులు మర్యాదపూర్వకంగా ఉండాలని ఆయన కోరుకుంటున్నట్లుగా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588